₹40

మార్చ్ - 2024

# బాల చెలిమి

పిల్లల వికాస పత్రిక

# BALA CHELIMI

సంపుటి : 33 • సంచిక : 6

Telugu Children's Monthly Magazine



MARCH - 2024

Editor : **Er. VEDAKUMAR MANIKONDA**

A PUBLICATION OF **CHILDREN'S EDUCATIONAL ACADEMY,** HYDERABAD, TELANGANA

# చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ
హైదరాబాద్ (Regd. 720/1982)

బాల చెలిమి
పిల్లల వికాస పత్రిక

## తెలంగాణ బడి పిల్లల కథలు



**10 పుస్తకాల సెట్ ధర రూ.330 • తగ్గింపు ధర రూ. 300**

పిల్లలకు అత్యంత ఆనందానిచ్చేది ఆట బొమ్మలు, కథల పుస్తకాలే. పాఠ్యపుస్తకాలు అందించే జ్ఞానానికి సమాంతరంగా మరెంతో లోకజ్ఞానాన్ని అందించేది బాల సాహిత్యమే. పుస్తకాలు పిల్లల ఆలోచనా నైపుణ్యాలను పెంచుతాయి. వారి ఊహలకు ప్రాణం పోస్తాయి. వారిలో సృజనాత్మకతను పెంచుతాయి. చరిత్ర, సంస్కృతి, కళలు, సైన్స్, మానవ స్వభావాలు, జంతు స్వభావాలు, ఆరోగ్య సంబంధిత అంశాలు - ఒకటేమిటి ప్రాథమిక విజ్ఞానఖని బాలసాహిత్యం, పిల్లలో నైతికతను, ఆధ్యాత్మికతను, సక్రమమైన ప్రవర్తనను, మంచి చెడుల అవగాహనను పెంచే బాధ్యతను బాలసాహిత్యమే నెరవేర్చగలదు.

ఇవి అచ్చంగా మన పిల్లలు రాసిన కథలు, స్వచ్ఛమైన కథలు. 'చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ' తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాల **"బడి పిల్లల కథలు"** సంకలనాలుగా అందమైన బొమ్మలతో గతంలో వెలువరించింది. అవి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ విశేష ఆదరణ పొందాయి.

అలాగే ఇప్పుడు పిల్లలకోసం తెలంగాణలోని ఉమ్మడి పది జిల్లాల బాల సాహిత్య రచయితలు రాసిన **"పెద్దలు రాసిన పిల్లల కథలు"** పది సంకలనాలను అందమైన బొమ్మలతో వెలువరించింది. చిన్నారులు, పెద్దలు, సాహితీ వేత్తలు ఎప్పటివలె ఈ పుస్తకాలను ఆదరిస్తారని ఆశిస్తున్నాం.

-మణికొండ వేదకుమార్
చైర్మన్, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ

## పెద్దలు రాసిన పిల్లల కథలు (ఉమ్మడి పది జిల్లాలు)



**10 పుస్తకాల సెట్ ధర రూ.350 • తగ్గింపు ధర రూ. 300**




ప్రతులకు
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు. మరియు
'భూపతి సదన్' 3-6-716, స్ట్రీట్ నెం.12,
హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029
ఫోన్ : 9030 6262 88
*email: edit.chelimi@gmail.com* *website : www.balachelimi.com*





## చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించిన ఇతర పుస్తకాలు



బాలచెలిమి
పిల్లల వికాస పత్రిక
BALA CHELIMI
Telugu Children's Monthly Magazine

సంపుటి: Volume: 33 | సంచిక : Issue : 6 | హైదరాబాద్ Hyderabad | మార్చి March | పేజీలు Pages 52 | రూ. ₹. 40



**లోపలి పేజీల్లో.......**




| | | |
|---|---|---|
| బడిలో చెలిమి, ఇంటిలో మాలిమి–బాలచెలిమి ... | మణికొండ వేదకుమార్.................. | 5 |
| ఉడుత – తోడేలు (కథ) ...................... | లియో టాల్‌స్టాయ్ ........................ | 6 |
| పర్యావరణం (కథ) .......................... | సంగనభట్ల చిన్న రామకిష్టయ్య ............ | 7 |
| సంగీతం .................................... | (మ్యూజిక్) ................................ | 9 |
| నెత్తిమీద మేకు కొట్టడం ...................... | (సైన్స్) .................................... | 10 |
| వనంలో వసంతం (కథ)...................... | డా॥ అమ్మిన శ్రీనివాసరాజు .............. | 11 |
| గాడిద తెలివి (కథ) .......................... | శ్రీమతి ఎస్. లక్ష్మి ........................ | 13 |
| ఉండవల్లి గుహలు .......................... | (యాత్ర) .................................. | 16 |
| ఒకే కుటుంబం (కథ) ........................ | ఐతా చంద్రయ్య ........................ | 17 |
| లోక జ్ఞానం (కథ) .......................... | పైడిమర్రి రామకృష్ణ ...................... | 19 |
| ఆత్మ విశ్వాసం (కథ) ........................ | ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి ................ | 21 |
| పెంగ్విన్ .................................. | (పక్షి) .................................... | 23 |
| భలే శ్రీవల్లి (కథ) .......................... | వాసాల నరసయ్య ........................ | 25 |
| చెలిమి క్లబ్ .................................. | (బాల చెలిమి) .......................... | 25 |
| పాప తెలివి ................................ | (కార్టూన్స్) ............................ | 26 |
| ఓ రాజ్యం కథ .............................. | డా॥ సిరి ................................ | 29 |

అలా చూడు చెల్లాయ్! ..................... (పాట) ................................ 32
టంగ్ యంగ్ (కథ) ......................... సురేష్ ఆత్మారామ్ ....................... 33
ప్రాక్టికల్ జోక్ ............................... (కథ) ................................ 36
వృక్షో రక్షతి రక్షితః (కథ) .................. దారం గంగాధర్ ....................... 37
జీవిత సత్యం (కథ) ......................... పబ్బత్ రమేష్ ........................... 39
నీళ్లుగా మారిన షర్బత్ ..................... మహీధర నళినీ మోహన్ .............. 41
రంగుల పండుగ-హోలీ..................... (పండుగ) .............................. 42
జహీరాబాద్ పిల్లల పండుగ ................ (సమాచారం) .......................... 43
మరో గ్రంథాలయ ఉద్యమ సభ విజయవంతం ..... మంచికంటి ....................... 45
ద స్టోరీస్ ఆఫ్ యాపలగూడ చిల్డ్రన ...... (సమాచారం) ........................... 46
పిల్లల మనో వికాసానికి కథలు దోహదం చొక్కాపు వెంకటరమణ .................. 47
తెలుగు బాల సాహితీ సిగలో
పర్యావరణ కథలు .......................... డా. అమ్మిన శ్రీనివాసరాజు .............. 49


## పబ్లిషర్స్ నోట్

చెలిమి అంటే స్నేహం. బడిలో చెలిమి.. ఇంట్లో కలిమి... బాల చెలిమి... చదువు కోడానికి పాఠ్య పుస్తకాలు మినహా ఇతర బాల సాహిత్యం అందుబాటులో లేని విద్యార్థుల్లో లోకజ్ఞానం పెంచి, రోజు రోజుకు విస్తరిస్తున్న ప్రపంచ జ్ఞానాన్ని మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు కూడ ఎప్పటికప్పుడు అందించి వారిని ఎవరికీ తీసిపోని విధంగా తయారు చేసే లక్ష్యంతో ప్రారంభమైన బాలల వికాస పత్రిక 'బాలచెలిమి'. రెండు సంవత్సరములు (2018 నుండి 2020 సం॥) చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ ఎకాడమీ ప్రతి నెలా రెండవ శనివారం 'బాలచెలిమి' ముచ్చట్లు నిర్వహించింది. బాలసాహితీవేత్తలు, ఐ.టి. తదితర రంగాలకు చెందిన సాంకేతిక శాస్త్ర నిపుణులు, సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలకు చెందిన నిష్ణాతులు అనేక మంది తమ తమ అనుభవాలను పంచుకున్నారు. పిల్లల బహుముఖ అభివృద్ధికి తగిన సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో పిల్లల పెంపకంలో అటు తల్లిదండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు బాల చెలిమి చక్కని ఉపకరణంగా ఉండాలనే ఆశయంతో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ ఎకాడమీ ఈ సంవత్సరం జనవరి నుండి బాల చెలిమిని మరింత ఆకర్షణీయ రంగులతో, విశేషాలతో మీ ముందుకు తెస్తున్నది. బాల బాలికలు, విద్యార్థినీ విద్యార్థుల, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు, బాలసాహితీ రచయితలు అందరూ 'బాలచెలిమి'ని ఆదరించి, తమ ప్రోత్సాహాన్ని అందించాలని కోరుతున్నాం.



ముఖచిత్రం:
సయ్యద్ హస్మతుల్లా
బొమ్మలు:
కూరెళ్ల శ్రీనివాస్




సంపాదకులు : మణికొండ వేదకుమార్

BALA CHELIMI
"CHANDRAM" 3-6-712/2, St.No.12, Himayatnagar,
Hyderabad - 500 029.
e-mail : edit.chelimi@gmail.com, www.balchelimi.com
Mob: 98480 44713

# బడిలో చెలిమి, ఇంటిలో మాలిమి - బాలచెలిమి

ప్రపంచవ్యాప్తంగా సామాజిక, పర్యావరణ పరిరక్షణ కృషిలో నాయకత్వం వహించి, మార్పుకు శ్రీకారం చుట్టిన వారంతా ప్రకృతి ఒడిలో పెరిగిన వారే. వారే ఈ తరాన్ని ముందుకు నడపగలరు.

కథ అంటే పిల్లలు చెవి కోసుకొంటారు. కథల పట్ల పిల్లలకున్న ఈ ఆసక్తిని పెంపొందించే క్రమంలో ఎన్నో కథలు వచ్చాయి. వస్తూనే ఉన్నాయి. పిల్లలకు జానపద గాథలంటే చాలా ఇష్టం. నిజానికి ఊహాలోకాల్లోకి, స్వప్న జగత్తులోకి ఎగిరి పోవడానికి రంగురంగుల రెక్కలు ఇచ్చే కథల అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న విలువలు, ఎప్పటికప్పుడు ఎదురయ్యే నూతన పరిణామాల పట్ల పిల్లల మనసుల్లో అవగాహన పెంచడం బాల సాహిత్యం ద్వారా మాత్రమే సాధ్య మవుతుందని మా విశ్వాసం.




చెలిమి అంటే స్నేహం. బడిలో చెలిమి.. ఇంట్లో మాలిమి... బాల చెలిమి. చదువు కోడానికి పాఠ్య పుస్తకాలు మినహా ఇతర బాల సాహిత్యం అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలలోని విద్యార్థులకు కూడా రోజురోజుకు విస్తరిస్తున్న ప్రపంచజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందించి వారిని ఎవరికీ తీసిపోని విధంగా తయారుచేసే లక్ష్యంతో ప్రారంభమైన బాలల వికాస పత్రిక 'బాలచెలిమి'.

కథలతో పాటు, కవితలు, పాటలు, సామెతలు, పొడుపు కథలు, ఫజిల్స్, జోక్స్, కళలు, సైన్స్, సాంకేతికజ్ఞానం, పర్యాటక ప్రాంతాలు, వింతలు-విశేషాలు వంటి పిల్లలలో ఆసక్తిని పెంచే వినూత్న శీర్షికలతో బాలచెలిమి మీ ముందుకు వస్తుంది.

బాల బాలికలు, విద్యార్థినీ విద్యార్థుల, తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు, బాలసాహిత్య రచయితలు అందరూ 'బాలచెలిమి'ని ఆదరించి, తమ ప్రోత్సాహాన్ని అందించాలని కోరుతున్నాం.

వేదకుమార్.యం
(మణికొండ వేదకుమార్)
ఎడిటర్ బాలచెలిమి








# ఉడుత - తోడేలు

అడవిలో ఒక ఉడుత ఉండేది. అది రోజూ అడవిలో దొరికే పండ్లు, లేత చిగుళ్ళు తిని ఆనందంగా ఒక చెట్టుమీది నుండి ఇంకో చెట్టుమీదికి దుముకుతూ ఉండేది. ఒకరోజు ఉడుత ఒక చెట్టుమీద నుండి ఇంకో చెట్టుమీదికి దుముకుతుంటే పట్టుతప్పి ఆ చెట్టు కింద నిద్రిస్తున్న తోడేలుపై పడింది. తోడేలుకు నిద్ర చెడింది. వెంటనే అది కోపంగా ఉడుతను పట్టుకుని "నా నిద్ర చెడగొడతావా! నిన్నిప్పుడు ఏం చేస్తానో చూడు. నమల కుండా గుటుక్కున మింగేస్తాను" అంది. "దయచేసి నన్ను ఒదిలిపెట్టు" అని బతిమాలింది ఉడుత. "సరే నిన్ను ఒదిలిపెడతాను. కాని నేనడిగే ప్రశ్నకు జవాబు చెప్పు" అంది తోడేలు. 'సరే' అన్నది ఉడుత. 'మీరు ఇంత ఆనందంగా ఎలా ఉండగలుగుతున్నారు. ఆడుతూ, గంతులేస్తూ ఏ చీకూ చింతా లేకుండా ఉంటున్నారు. మేము ఎప్పుడూ ఏదో అశాంతితో చికాకుగా ఉంటాము. ఎందుకో చెప్పు' అంది. దానికి ఉడుత – 'నిన్ను చూస్తుంటే భయంవేస్తోంది. నన్ను ఒదిలిపెట్టు. చెట్టుపైకి వెళ్ళి చెబుతా' అంది.



'సరే'నని తోడేలు ఉడుతను ఒదిలి పెట్టింది. ఉడుత వెంటనే చెట్టు కొమ్మపైకి వెళ్ళి 'మా మనసులో ఎలాంటి చెడ్డ ఆలోచనలుండవు. ఎవరికీ హాని చేయాలనే తలంపే రాదు. మనసులో ఎలాంటి చెడు ఆలోచనలు లేకుంటే సంతోషంగా ఉండొచ్చు. మీ మనసులో ఎప్పుడూ ఏవో చెడ్డ ఆలోచన లుంటాయి. అవి మీ మనస్సుకు శాంతి లేకుండా చేస్తాయి. అందుకే మీరు ఎప్పుడూ అలా అశాంతితో ఉంటారు' అంది. అది విని తోడేలు నిజం తెలుసుకొని సిగ్గుపడ్డది.

**(లియో టాల్‌స్టాయ్ కథ ఆధారంగా)**



కథ

# పర్యావరణం



కౌశాంబీ రాజ్యాన్ని కీర్తి సేనుడు పరిపాలిస్తున్న కాలంలో ఉన్నట్టుండి ఆ రాజ్యంలో వర్షాలు లేక కరువుకాటకాలు ప్రారంభమైనాయి. ప్రజలంతా ఆకలితో ఆహాకారాలు చేశారు. మంత్రి తమ మిత్ర రాజ్యాల నుండి ఎన్ని సార్లు సరకులను దిగుమతి చేసినప్పటికినీ ప్రజల అవసరాలకు అవి సరిపోలేదు. దానికి తోడు ఎప్పుడూ అన్ని పోటీల్లో విజయఢంకా మోగించే కౌశాంబీ రాజ్యం తమకన్నా చిన్న రాజ్యాల కంటే కూడా చాలా వెనుకబడిపోయింది. కానీ మహారాజు ఇవేవీ పట్టించుకోకుండా తన విలాసాలలో మునిగితేలాడు. అప్పుడు మంత్రిగారు రాజు గారిని కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికినీ ఫలితం లేకపోయింది. మంత్రి సలహాలను కూడా రాజుగారు పెడచెవిని పెట్టారు. ఇలా ఉండగా రాజుగారికి సభలో ప్రశ్నలు అడగడం అంటే చాలా ఇష్టం. అది తెలుసుకున్న మంత్రిగారు రాజు గారిని ఒక ప్రశ్న అడగమని చెబుదామని అనుకున్నాడు.

మరునాడు మంత్రిగారు రాజుగారిని కలిసి అతనిని ఒక ప్రశ్నను సభలో అడగమని అతని చెవిలో ఏదో చెప్పాడు. అందుకు రాజు సంతోషంతో "మంత్రిగారూ! మీ ప్రశ్నని రేపు సభలో అడుగుతాను. నాకు ప్రశ్నలు అడగడం అంటే చాలా సరదా అని మీకు తెలుసు కదా! అందరూ ఈ ప్రశ్నకు ఏమి జవాబు చెబుతారో అని ఆసక్తిగా ఉంది "అని అన్నాడు.

ఆ తెల్లవారి సభ ప్రారంభమైంది. మహారాజు లేచి "మేధావులారా! అన్నింటికన్నా గొప్పది ఏది" అని ప్రశ్నించాడు. ఒకరు లేచి "ధనం" అని అన్నారు . మరొకరు "కీర్తి ప్రతిష్టలు" అని అన్నారు. ఇంకొకరు "పాండిత్యం" అని అన్నాడు. మరొకరు "కళ" అని అన్నారు. ఇలా ఎవరికి తోచిన రీతి వారు జవాబు చెప్పారు.

రాజు అప్పుడు మౌనంగా ఉన్న రుద్రభట్టును మంత్రి సూచనచే తన ప్రశ్నకు జవాబు చెప్పమని ప్రశ్నించాడు. అప్పుడు రుద్రభట్టు "మహారాజా! అన్నింటికన్నా గొప్పది మరియు ముఖ్యమైనది ఆరోగ్యం. అందుకు కావలసింది మనం పరిశుభ్రత పాటించి పర్యావరణాన్ని కాపాడుకోవడం" అని అన్నాడు. అప్పుడు రాజు దాని ప్రాముఖ్యతను తెలుపమని అన్నాడు.



అప్పుడు రుద్ర భట్టు సభలో లేచి "మహారాజా! ఒక్క ఆరోగ్యం బాగా ఉంటేనే కదా ఇవన్నీ కలిగేవి. ఆరోగ్యం బాగా లేకుంటే ఎంత డబ్బు ఉన్నా, ఎంత కీర్తి ప్రతిష్టలు ఉన్నా, ఎంత పాండిత్యం ఉన్నా, ఎన్ని కళలు ఉన్నా అవి అన్నీ వ్యర్థమే కదా!" అని అన్నాడు. రాజు అందుకు ఏం చేయాలో అది కూడా చెప్పమన్నాడు. అప్పుడు రుద్రభట్టు "మహారాజా! నాదొక ముఖ్యమైన మనవి. ముందు మన ప్రజల ఆకలిని తీర్చండి. తర్వాత వారికి చదువును చెప్పి అక్షరాస్యులను చేయండి. ఇంకొక విషయం ఏమిటంటే మన దగ్గర ఉన్న కొద్దిపాటి అడవుల్లో ఆయుర్వేద మొక్కలు చాలా తక్కువగా ఉన్నాయి. అందువలన చాలా మంది జనం రోగాల బారిన పడి కోలుకోలేక మనం అన్ని రంగాల్లో ఇతర రాజ్యాల కన్నా చాలా వెనుకబడి పోతున్నాం. అందువల్ల అందరిచేత మొక్కలు నాటించండి. అనారోగ్యంగా ఉండడం వల్లే మనం పొరుగు రాజ్యాల్లోని పోటీలలో కూడా విజయం సాధించలేకపోతున్నాం. ఇవన్నింటికీ కారణం పరిసరాలన్నీ పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడమే. అందువల్ల పర్యావరణాన్ని కాపాడుకుంటే ఈ రోగాలను అరికట్టవచ్చు. ప్రజలందరూ సోమరులుగా ఇంట్లో కూర్చొనకుండా శ్రమపడి పని చేయాలి. ప్రజలు ఎండలో కూడా కొంత సమయం గడపాలి. పుష్టికరమైన ఆహారాన్ని తినాలి. అన్నీ మొక్కలతో పాటు పండ్ల మొక్కలను కూడా నాటించి ముందు ముందు ప్రజలందరూ పండ్లు తినేలాగా ప్రోత్సహించాలి. వారి ఆరోగ్యం మెరుగుపడితే మనం అన్ని రంగాల్లో ముందు ఉంటాం. అందుకే ముందు ఆకలి, తర్వాత విద్య కావాలి. విద్య నేర్చిన తర్వాత వారికి పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో తెలుస్తుంది." అని అన్నాడు.

రాజుకు ఆయన సూచనలు నచ్చి ఆయన చెప్పినట్లే చేశాడు. కొన్ని ఏళ్ల తర్వాత కౌశాంబీ రాజ్యం ఆకలి, విద్య, పర్యావరణంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వడం వల్ల అన్నింటిలోకి అగ్రగామిగా మారి ఇతర రాజ్యాలకు ఆదర్శప్రాయం అయింది. రుద్రభట్టు సలహాతోనే మంత్రి రాజుగారి చెవిలో ఈ ప్రశ్నను అడగమని కోరాడనీ, తర్వాత సభలో రాజు గారిని ఒప్పించే విషయం తాను చూసుకుంటానని రుద్రభట్టు మంత్రికి చెప్పినట్లు ఎవ్వరికీ తెలియదు.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య
m: 9908554535
e : ramakistaiah195906@gmail.com

## సంగీతం

సంగీతం అరవై నాలుగు కళల్లో ఒకటి. శబ్దాన్ని కాలంతో మేళవించి వినసొంపుగా మార్చే విలక్షణ ప్రక్రియ సంగీతం. శృతి, రాగం, తాళం, పల్లవి అనేవి సంగీతం యొక్క ప్రాథమిక శబ్ద లక్షణాలు. శిశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తి గానం రసం ఫణి అని కదా. శిశువునైనా, పశువునైనా రంజింపజేసే జీవలక్షణం సంగీతానికి ఉంది. హైదరాబాద్‌కు చెందిన గజల్ విఠల్‌రావు గజల్ గాయకులుగా సుప్రసిద్ధుడు. హిందుస్థానీ సంగీత విద్వాంసుడు. హైదరాబాద్ చివరి పాలకుడు ఉస్మాన్ మీర్ అలీఖాన్ దర్బార్‌లో గాయకులుగా ఉన్నాడు. 1929లో జన్మించిన పండిట్ విఠల్‌రావు ఆత్మారాం శివ్‌పూర్‌కర్ జూన్ 25, 2015న 86వ యేట హైదరాబాద్‌లో కన్నుమూశారు. హిందీ, ఉర్దూ గజల్ గానానికి మేరు పర్వతం వంటి కీర్తి గజల్ విఠల్‌రావు సొంతం.

## నృత్యం



నృత్యం లేదా నాట్యం ప్రదర్శనా కళల్లో ఒకటి. భారతీయ అలంకారకులు పేర్కొన్న అరవైనాలుగు కళల్లో ఇది ఒకటి. మన భారతదేశంలో ప్రాచుర్యంలో ఉన్న నాట్యరీతులను భారతీయ నాట్యం లేదా భారతీయ నృత్యం అంటారు. అనేక భాషలు, సంస్కృతులు గల మన దేశంలో అనేక నృత్యరీతులు కనిపిస్తాయి. ప్రతి రాష్ట్రానికి ఒక ప్రత్యేక నృత్యరీతి ఉంది. వీటిలో జానపద, సంప్రదాయ నృత్యాలు ప్రత్యేకంగా ఉన్నాయి.

**పేరిణి నృత్యం :**

తెలుగువారి ప్రత్యేక నృత్య రీతిల్లో పేరిణి నృత్యం లేదా పేరిణి శివతాండవం ఒకటి. పూర్వ కాలంలో దీనిని యోధుల నృత్యంగా కూడా పిలిచేవారు. యుద్ధానికి వెళ్లేముందు సైనికుల్లో స్ఫూర్తిని కలిగించేందుకు పరమశివుని ముందు ఈ నృత్యాన్ని ప్రదర్శించేవారు. రామప్ప దేవాలయంలోని శిల్పకళలో ఈ పేరిణి నృత్యరీతుల్ని చూడవచ్చు. కాకతీయుల కాలంలో వైభవంగా వెలుగు వెలిగిన పేరిణి కాకతీయ మహా సామ్రాజ్య పతనం తరువాత ప్రాచుర్యాన్ని కోల్పోయింది. డా.నటరాజ రామకృష్ణ గారు నిరంతరం శ్రమించి మళ్లీ పేరిణిని వెలుగులోకి తీసుకువచ్చారు.

సైన్స్

# నెత్తిమీద మేకు కొట్టడం

పూర్వం ఒక హరిదాసు నవాబు దర్శనం చేసుకుని, రసవత్తరంగా హరికథ చెప్పి నవాబును మెప్పించాడు. నవాబు వెంటనే హరిదాసు వంటినిండా మల్లె మాలలు చుట్టి ఏనుగుపై ఊరేగించి వెయ్యి వరహాలు బహుమానం ఇవ్వమని ఆజ్ఞాపించాడు. భటులు దాసును పక్కగదిలోకి తీసుకువెళ్ళి మల్లెమాలలు వంటి నిండా చుట్టారు. కాని దాసుకు బట్టతల ఉండటం వలన తలమీద మల్లెమాలలు జారిపోయాయి. భటులు రాజు వద్దకు వచ్చి ప్రభువు చెప్పినట్లు చేయలేక పోతున్నామని కారణం వివరించారు. తన మాటకు ఎదురు ఉండటం నవాబు క్షమించలేకపోయాడు. "జారిపోతున్నాయి అనే సాకుతో బట్టతల మీద మల్లెమాలలు చుట్టడం మానేస్తారా? దాసు గారి గుండు మీద మేకులు కొట్టి మాలలు చుట్ట బెట్టండి". అని కోపంగా అన్నాడు. ఈ మాటలు విన్న దాసుగారు కిటికీలో నుంచి దూకి పారిపోయాడు. తలమీద మేకు కొట్టించు కోవడం అంటే ఎంతటి ధైర్య వంతుడికైనా సాధ్యమయ్యే పనికాదు. నేను చెప్పే గమ్మత్తు అచ్చంగా ఇటు వంటిది కాదు.



## సిరి (చిరు) ధాన్యాలు :

మన ఆహారంలో ఉన్న సహజ పీచు పదార్థమే (DIETARY ఫైబర్) మన ఆహారం నుండి రక్తంలోకి గ్లూకోజ్ విడుదల జరిగే ప్రక్రియను నియంత్రిస్తుంది. ఒకేసారిగా అధిక మొత్తంలో గ్లూకోజ్‌ను విడుదల చేయాలా, లేదా చిన్న మొత్తాలలో కొద్దిగంటల పాటు విడుదల చేయాలా అనేది ఆహారపు ధాన్యంలో ఇమిడి ఉన్న పీచు పదార్థమే నిర్ణయిస్తుంది. సిరిధాన్యాల గొప్పదనం అధికంగా ఫైబర్ కలిగి ఉండటం మాత్రమే కాదు. అసలు అధికం అనే మాట ఇక్కడ సరైనది కాదు. సమతుల్యంగా, ఆహారంలోనే ఇమిడి ఉన్న సహజమైన Dietary ఫైబర్ కలిగి ఉండటం వాటి ప్రత్యేకత. మూడు పూటలా తిన్నపుడు, ఆ రోజుకు మనిషికి అవసరమైన 25-30 గ్రాముల ఫైబర్ (ప్రతీ మానవుడికి రోజుకు 38 గ్రాముల ఫైబర్ కావాలి) ఈ ధాన్యాల నుండే లభిస్తుంది. తక్కిన 10 గ్రాములూ కూరగాయల నుండి, ఆకుల కూరల నుండి పొందవచ్చు. ఒక్కొక్క సిరిధాన్యం కొన్ని రకాల దేహపు అవసరాలనూ, ప్రత్యేకమైన రోగనిర్మూలన శక్తినీ కలిగి ఉన్నాయి.

కథ

# వనంలో వసంతం

బొగత అడవిలో రకరకాల జంతువులు, పక్షులు ఉండేవి. తెల్లారితే చాలు. దేని పనుల్లో అవి తలమునకలు అయిపోయేవి. అనుకోకుండా ఒకదానికొకటి ఎదురుపడిన మొక్కుబడి పలకరింపు తప్ప ఏ ఒక్కటి ఆత్మీయంగ మనసు విప్పి మాట్లాడుకునేవి కావు. వెళ్లామా! తిన్నామా! వచ్చామా, పడుకున్నామా. అనేకాని ఒకరికష్టాల్లో ఒకరు ఒకరి ఆనందాల్లో మరొకరు పాలుపంచుకోవడం అస్సలు వుండేదికాదు. అంత తీరుబడిలేని జీవనం సాగించుకుపోతున్నాయి.



అలా జరుగుతుండగ వసంత కాలం వచ్చింది. అడవిలోని చెట్లన్ని కొత్త ఆకులు, పూలతో కళకళ లాడుతున్నాయి. అదే సమయంలో పెనుగోలు అడవినుంచి ఒక లేడి చెంగుచెంగున దూకుతు బొగత అడవి వైపు వచ్చింది. దానికి కొత్త ప్రాంతాలు వెళ్లడం కొత్తవారితో స్నేహం చేయడం అన్న తెగ సరదా.

ఆ అలవాటు ప్రకారమే ఆ లేడి ఇటువైపు వచ్చింది. కాని ఇక్కడ జంతువులు ఏ ఒక్కటి పట్టించుకోవడంలేదు. మాటవరసకు పలకరించడం కూడా లేదు. ఈ అడవి జంతువుల తీరు చూసి దానికి జాలేసింది. అయిన తన సహజ గుణం వదల్లేక సరదాగా చెంగుచెంగున ఎగురుతూ దాపునేవున్న 'ఇప్పగూడెం' వైపు వెళ్లింది. అప్పుడు అక్కడ గిరిజనులంత

రంగుల సంబురం చేసుకుంటున్నారు. మోదుగపూలతో తయారు చేసిన రంగులను వెదురు గొట్టాల్లో పోసికుని ఒకరి మీద ఒకరు చల్లుకుంటు భలేసంబరంగా వున్నారు.

అది చూసిన లేడికి మెరుపులాంటి ఆలోచన వచ్చింది. ఎవ్వరూ చూడకుండ ఓ రెండు వెదురుగొట్టాల్లో రంగు నీళ్లు తీసుకుని బొగత వైపు అడవిలోకి వచ్చింది. అక్కడ దారిపక్క ఒక పెద్ద నీళ్ల మడుగు కనిపించింది. తన దగ్గరున్న రంగునీళ్లు ఆ మడుగులో కలిపేసింది. మడుగంత రంగునీళ్లతో కళకళలాడసాగింది.

అంతలో అటుగ వస్తున్న కుందేలును చూసిన లేడి. ఒక గొట్టం నిండా మడుగులోని రంగు నీళ్లు తీసుకుని కుందేలు మీద పోసింది. అనుకోకుండా ఆ పనితో తెల్లని తన ఒళ్లంతా ఎర్రగా మారిపోయింది. అంతలోనే అటుగ పోతున్న ఉడత కుందేలును చూసి పకపక నవ్వడం మొదలుపెట్టింది.

నామీద పడ్డ రంగునీళ్లు చూసి నవ్వుతావా? వుండు నీపని చెబుతా అని కుందేలు పక్కనే వున్న వెదురుగొట్టంతో మడుగులోని రంగునీళ్లు తీసుకుని ఉడత మీద జల్లబోతుండగ అటుగా వస్తున్న తోడేలు మీద ఆ రంగు నీళ్లు పడ్డాయి.

“చూడటానికి మూరెడు లేవు నామీదే రంగు నీళ్లు పోస్తావా? వుండు నీ పని చెబుతా” అని పక్కనే వున్న రంగు నీళ్ల మడుగులో నీళ్లు తెచ్చి కుందేలు మీద కుమ్మరించబోయింది తోడేలు. అప్పుడే అటుగ ఎలుగుబంటి వస్తుండటంతో కుందేలు చెంగున పక్కకు దూకడంతో తోడేలు కుమ్మరించే నీళ్లు కాస్త ఎలుగుబంటి మీదపడి నల్లటి ఎలుగుబంటి వింతరంగులోకి మారిపోయింది. పొడవాటి వెంట్రుకలు తడిసిపోయి దాని రూపమే మారిపోయి నవ్వు పుట్టిస్తుంది.

అలా అక్కడికి చేరిన జంతువులన్ని అనుకోకుండా ఒకరిమీద ఒకరు రంగు నీళ్లు పోసుకోవడంతో మొదట అక్కసుతో మొదలైన ఆ తరువాత అది ఆటగ మారి అందరికి ఆనందం కలిగింది. ఆ రంగు నీళ్ల మడుగు చెంతకు అడవిలోని జంతువులు పక్షులు అన్నీ ఒక్కొక్కటిగా రావడం ఒకరిమీద ఒకరు రంగు నీళ్లు జల్లుకుంటూ మధ్యాహ్నం దాకా ఒక ఆటలాగ ఆనందంగ గడిపి దేని తావులకు అవి వెళ్లిపోయాయి. ఇదంత అక్కడేవున్న పొదలో నుండి చూస్తున్న లేడికి మరింత ఆనందం కలిగింది.


తెల్లారి అడవిలోని జంతువులన్ని యధావిధిగా దేని పనులు అవి చేసుకోవడంలో పడిపోయిన నిన్న రంగునీళ్ల మడుగు వద్ద జరిగిన విషయాలు మళ్లీ మళ్లీ గుర్తు కొచ్చినప్పుడల్ల తెగనవ్వు వచ్చేది. ఒకదానికొకటి ఎదురైనప్పుడు అదే విషయం గుర్తొచ్చి నవ్వుతూ పలకరించుకోకుండ వుండలేకపోయేవి.

అలా ఆరోజు మొదలు అక్కడి జంతువులు పక్షులు అన్నిటిలో తెలియని మార్పు వచ్చి చేరింది. ఎదురుపడినప్పుడు పలకరించుకోవడమే కాదు. ఒకరిపట్ల ఒకరు సహకరించుకోవడం ఒకరి కష్ట సుఖాల్లో ఒకరు పాలు పంచుకోవడం మొదలు పెట్టాయి. ఒకరికొకరు సహకరించుకోవడంలోని ఆనందం అనుభూతి ప్రత్యక్షంగా అనుభవించిన ఆ జంతువులు పక్షులు అందుకు కారణమైన పెనుగోలు లేడిని అభినందించటమే కాదు నీలాంటి మంచివాడు ఎప్పుడు మాతోనే వుండాలి. ఏ పండుగైన అందరి ఆనందం కోసం గదా అని మా అందరి బంధువు నువ్వే అంటూ మనసారా అభినందించాయి.

– డా॥ అమ్మిన శ్రీనివాసరాజు

# గాడిద తెలివి





చాలా కాలం నాటి మాట. అదో చిన్న ఊరు. ఆ ఊళ్లో ఒక వర్తకుడు ఉండేవాడు. అతనికి వ్యాపారమేకాక, బోలెడంత వ్యవసాయం కూడా ఉండేది. అతని కొట్టం నిండా ఎడ్లు, ఆవులు ఉండేవి. పాలేర్లు ఆ వర్తకుడి వ్యవసాయం చూసేవారు. అతడు మటుకు నెలకు పది రోజులు వ్యాపారం పని మీద ఊళ్ళు తిరిగేవాడు. అలా అతను బయటికి వెళ్ళినప్పుడల్లా ఒక గాడిదమీద ఎక్కి వెళ్ళేవాడు. అతడు ఇంటిపట్టున ఉన్నప్పుడు గాడిదకు పని ఏమీ ఉండేదికాదు. హాయిగా తింటూ సరదాగా కాలం గడిపేది. అన్నట్లు ఇంకో సంగతి, ఆ వర్తకుడికి జంతువుల భాష చక్కగా తెలుసు.

గాడిదకొట్టం పక్కనే ఎడ్ల కొట్టం ఉండేది. అందులో ఒక ఎద్దు రోజంతా పొలంలో గొడ్డు చాకిరి చేసేది. రాత్రి పాలేరు వేసిన గడ్డి ఆవురావురుమంటూ

తినేసేది. కుడితి పొయ్యగానే తో ఊపుకుంటూ తాగేసేది. ఒకనాడు ఎద్దును చూసి, గాడిద ఇలా అంది. "నేను చూడు. నెలకు పదిరోజులు పనిచేస్తాను. మిగతా రోజులు కమ్మగా తింటూ, కడుపులో చల్ల కదలకుండా పడుకుంటాను. మరి నువ్వో, రోజంతా ఒళ్ళు హూనమయ్యే టట్టు బండ చాకిరీ చేస్తావు" అంది.

"ఏం చేస్తాను. అది నా నుదుటి రాత. నువ్వు నోచుకుని పుట్టావు. అందుకే నిన్ను చూస్తే నాకు అసూయ" అంది ఎద్దు.

"అసూయపడి లాభంలేదు. బతకడం నేర్చుకో. నేను చెప్పినట్టు చెయ్యి. రేపు పొద్దున్నే పాలేరు రాగానే మొండికేసుకుని కూర్చో. పనిలోకి పోవద్దు. దగ్గరకు వస్తే కొమ్ములతో బెదిరించు. ఆ దెబ్బతో వాడు నీ జోలికి రాకుండా వెళ్ళిపోతాడు. ఇద్దరం ఎంచక్కా రోజంతా ముచ్చట్లు చెప్పుకోవచ్చు." అంది గాడిద. చల్లగాలికోసం డాబా మీదికి వచ్చిన వర్తకుడు వాటి సంభాషణ విన్నాడు. మర్నాటు పాలేరు వచ్చి తట్టితే ఎద్దు లేవలేదు. పైగా అతణ్ణి కుమ్మి అవతల పడేసింది. లబోదిబో మంటూ వాడు వర్తకుడి దగ్గరకు వెళ్ళి జరిగిందంతా చెప్పాడు.

"ఏం చేస్తాం. ఎద్దు మొండికేస్తే దాన్ని లొంగతీయడం మన తరం కాదు. ఇవ్వాళ్టికి ఎద్దుకు బదులు గాడిదను తీసుకెళ్ళి పనంతా దానితో చేయించు" అన్నాడు వర్తకుడు.

వర్తకుడు చెప్పినట్టుగానే పాలేరు గాడిదను పొలానికి తీసుకెళ్ళాడు. రోజంతా దానితో పొలం దున్నించాడు. మధ్యలో అది మొరాయిస్తే చర్మం ఊడి వచ్చేటట్టు కొట్టాడు. రోజంతా పొలంలో పనిచేసిన గాడిదకు నీరసం ముంచుకొచ్చింది. ప్రాణం పోతుందేమోనని భయం కూడా వేసింది. సాయంత్రం పాలేరు గాడిదను తీసుకొచ్చి కొట్టంలో కట్టేశాడు. గాడిదకు ఒళ్ళంతా పచ్చిపుండులా అయింది. కాస్త కమ్మగా తిని పడుకుంటే తెల్లవారేసరికాల్లా మామూలుగా అవుతాననుకున్న దాని ఆశ నిరాశే అయింది. రోజూ ఇచ్చే రుచికరమైన మేతగాక, ఎద్లకు వేసే నాసిరకం మేతను దానికి వేశాడు. ఆ మేత గాడిదకు సొక్కలేదు. 'ఇదంతా నా చేతులారా చేసుకున్నాను. హాయిగా తిని పడుకోక, ఆ ఎద్దుకు లేనిపోని సలహాలు ఇచ్చాను. నేను గనక ఇలా ర్జోంతా పొలం దున్నితే వారం రోజుల్లో చస్తాను. ఎలాగయినా ఈ ఆపదనుంచి తప్పించుకోవాలి అని' ఆలోచిస్తున్న గాడిదకు టక్కున ఒక ఉపాయం తట్టింది. వెంటనే పక్కనే ఉన్న ఎద్దు వైపు తిరిగి.

"ఏం ఎద్దు బావా! ఎలా ఉంది నా సలహా" అంది. 'గాడిదబావా! నీ బుర్ర తీసుకెళ్ళి మ్యూజియంలో పెట్టవచ్చు. రోజంతా కమ్మగా తింటూ హాయిగా పడుకున్నాను. నీకు జీవితాంతం ఋణపడి ఉంటాను" అంది ఎద్దు ఆనందంగా.

"అసలు నీకు జీవితం అనేది ఉంటే కదా! ఋణపడి ఉండటానికి" అంది గాడిద విచారంగా మొహం పెట్టి. "అదేమిటి అలా అంటున్నావు?" అంది ఎద్దు భయంగా.

"ఏం లేదు. నేను పొలం నుంచి వచ్చేటప్పుడు మన యజమాని, పాలేరు మాట్లాడుకుంటుంటే విన్నాను. ఆ ఎద్దు మొరాయిస్తుంది కదా! ఇక దాన్ని మేపడం దండగ. రేపు గనక అది మాట వినకపోతే దాన్ని తీసుకెళ్ళి కసాయి వాడికి అమ్మేసెయ్. నాలుగు డబ్బులైనా వస్తాయి అన్నాడు. నువ్వు నమ్మవుగానీ ఎద్దుబావా! ఆ మాటలు వినగానే నా గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. నీకు అప్పుడే నూరేళ్ళు నిండిపోయాయా అని వలవలా ఏడ్చాను అంది.

"అమ్మో! చచ్చి సాధించేదేముంది. బతికి బట్టకడితే ఎన్నటికయినా మంచి రోజులు రాకపోతాయా? రేపటి నుంచీ నోరు మూసుకుని పనిలోకి పోతాను" అంది ఎద్దు.

'హ్మయ్య' అని నిట్టూర్చింది గాడిద. కొట్టం పక్కనే ఉన్న యజమాని, గాడిద మాటలు విన&ఆనడు. 'గాడిదలకు తెలివిలేదనుకుంటాం కాని, అవి చాలా తెలివిగల జంతువులు' అనుకున్నాడు.

–శ్రీమతి ఎస్. లక్ష్మి






















## మీ గడపలోకి అడుగిడనున్న

## బాలచెలిమి


చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో మణికొండ వేదకుమార్ సంపాదకత్వంలో 1990 మరియు 1991 సంవత్సరములలో వెలువడిన పత్రికకు మంచి ఆదరణ పొందిన 'బాలచెలిమి' పిల్లల వికాస పత్రికను పునరుద్ధరించామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం. బాలలో సృజనాత్మకతను పెంచి విజ్ఞాన వినోదాలను అందించాలన్న లక్ష్యంతో 'బాలచెలిమి' జనవరి 2024 సంచిక నుండి ఆకర్షణీయమైన రంగులతో మరిన్ని పేజీలతో మీ ముందుకు వస్తుంది.

'బాలచెలిమి'కి రచయితల నుండి, బాలల రచనలను ఆహ్వానిస్తున్నాం.

మీ రచనలను పంపవలసిన మా చిరునామా:

ఎడిటర్, 'బాలచెలిమి',
చంద్రం, 3-6-712/2, స్ట్రీట్ నెం.12, హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029, తెలంగాణ.

Mobile : 9030626288
Email : desk.chelimi@gmail.com
Website : www.balachelimi.com



# ఉండవల్లి గుహలు

కొండలను తొలిచి నిర్మించిన గుహాలయాలకు ఉండవల్లి గుహలు ఒక ఉదాహరణ. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం లోని ఉండవల్లి గ్రామంలో కృష్ణా నదికి దక్షిణంగా ఈ గుహలు ఉన్నాయి. 4-5 శతాబ్ధాల కాలంలో ఇక్కడ చిన్న చిన్న గుహలను తొలిచారు. అయితే వీటిలో పెద్ద గుహ నాలుగు అంతస్తులను కలిగి ఉంది. రెండవ అంతస్తులో ఒకే గ్రానైట్ రాతితో చెక్కిన అతి పెద్ద అనంత పద్మనాభుడి విగ్రహం ఉంది. తొలుత ఈ గుహలను బౌద్ధ ఆరామాల రీతిలో నిర్మించినట్లు కనిపిస్తుంది. ఉండవల్లి గుహలను క్రీ.శ. 420 నుంచి 620 సంవత్సరాల మధ్య పరిపాలించిన విష్ణుకుండిన రాజుల కాలంలో నిర్మించారు. హైదరాబాద్ నుంచి 280 కిలో మీటర్ల దూరంలో, విజయవాడ నుంచి రాజధాని అమరావతికి వెళ్ళే దారిలో 6 కిలో మీటర్ల దూరంలో, గుంటూరు నుంచి 22 కిలో మీటర్ల దూరంలోను ఉండవల్లి ఉంది. మంగళగిరి, అమరావతి, విజయవాడ ఇక్కడకు దగ్గరలో ఉన్న దర్శనీయ స్థలాలు.

## సామెతలు

తెలుగు సాహిత్యంలో సామెతల కేమీ కొదవ లేదు. నగర జీవి మరిచిపోయినా ఈ సామెతలు పల్లె జనం నోళ్లలో నేటికీ నానుతూ ఉన్నాయి. జంతువులు, చెట్లు, వ్యవసాయం... ఇలా ఎన్నో విషయాల గురించి విలువైన సమాచారాన్ని సామెతల్లో నిక్షిప్తం చేశారు మన పూర్వీకులు. అటువంటి సామెతల నుంచి కొన్ని తెలుసుకుందాం.

- అంత ఉరిమీ ఇంతేనా కురిసింది
- అందని ద్రాక్ష పుల్లన
- అందరి కన్నా తాడిచెట్టు పెద్ద
- అందరికీ అన్నం పెట్టేవాడు రైతే
- అందితే తియ్యన అందకపోతే పుల్లన
- అగ్నికి వాయువు తోడైనట్టు
- అచ్చివచ్చిన భూమి అడుగైనా చాలు
- అడవిలో ఆంబోతై తినాలి



# ఒకే కుటుంబము

పల్లెటూరిలో ఉండే రాజయ్యకు రెండు ఎకరాల వ్యవసాయభూమి వుంది. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పండిన ధాన్యాన్ని గరిసెల్లో భద్రపరుచుకుంటున్నాడు. కొంత అమ్మేస్తున్నాడు. గరిసెల్లోని ధాన్యాన్ని ఎలుకలు ఎగబడి తినేస్తున్నాయి. అదొక సమస్యగా మారింది.

పిల్లి ఎలుకలను తింటుంది గదా! అందుకే ఎలుకల బాధ తీరేందుకు ఒక పిల్లిని పెంచుకున్నాడు. పిల్లిని చూసి ఎలుకలు పారిపోయినై. ధాన్యం భద్రంగా వుంది.

రాజయ్య రోజూ ఉదయమే పొలానికి వెళ్లేవాడు. అతని భార్య కమల వంటచేసి, పిల్లలను బడికి పంపించేది. తనకు, భర్తకు మధ్యాహ్న భోజనం పొలం వద్దకు తీసుకెళ్లేది.

సాయంత్రం పిల్లలు బడినుండి, రాజయ్య దంపతులు పొలం నుండి వస్తారు. ఈ మధ్యకాలములో ఇంటి కాపలా కోసం ఒక కుక్కను పెంచుకున్నారు. కుక్క ఇంటిని జాగ్రత్తగా కాపలా కాస్తోంది.

కమల రోజూ పిల్లికి, కుక్కకు పాలబువ్వ పెడుతుంది. అవి స్నేహంగా తిరుగుతున్నాయి.

ఒకరోజు రాత్రి ఇంటి వెనక తలుపుల్ని చాకచక్యంగా తెరిచి ఇద్దరు దొంగలు ఇంటిలో ప్రవేశించారు. ఒకడు కత్తి చూపించి బెదిరించి కమల ఒంటిమీదున్న బంగారు నగలివ్వమంటున్నాడు. ఇద్దరు కలిసి రాజయ్య దంపతులను, పిల్లలను ఒకేచోట కట్టి పడేశారు. వారంతా గట్టిగా అరిచారు. అరుపులు విని కుక్క, పిల్లి వారి వద్దకొచ్చినై. సైగలతో సంప్రదించుకున్నై. యజమానికేమీ నష్టం జరగ గూడదనుకున్నై.

కుక్క రోషముతో ఇద్దరు దొంగల పిక్కల్ని కరిచింది. పిల్లి వారి ఒళ్లంతా గీరిపెట్టి రక్కింది. దొంగలకు గాయాలైనాయి. పారిపోలేక కూలబడ్డారు. కుక్క గల్లీలో కెళ్లింది. గట్టిగా మొరిగి జనాలను నిద్రలేపి తీసుకొచ్చింది. జనాలు దొంగల కాళ్లు చేతులు కట్టేశారు. రాజయ్య కుటుంబమువారి కట్లు విప్పారు. దొంగల్ని పోలీసుల కప్పగించారు.

రాజయ్య దంపతులు కుక్క, పిల్లి చేసిన సహాయాన్ని మెచ్చుకున్నారు. ఆ మాటల్ని కుక్క, పిల్లి విన్నాయి. గర్వంగా ముఖాలు చూసుకున్నై. పిల్లి సంతోషంతో "కుక్కన్నా! నేను దొంగల్ని కక్కి గీకిన. నా సాయం వల్లనే యజమానికి ఆస్తి నష్టం జరగలేదు" అన్నది.

కుక్కకు రోషమొచ్చింది."అదికాదు, నేను దొంగల పిక్కల్ని కరిచిన, గల్లీలోని జనాలను తీసుకొచ్చిన కాబట్టి నా సాయం వల్లనే మన యజమానికి నష్టం జరుగలేదు." జవాబిచ్చింది.

అవి రెండూ నేనంటే నేనే సాయం చేశానని వాదించుకో సాగాయి. అప్పుడు రాజయ్య అటువచ్చి అంతా విన్నాడు. విషయాన్ని యజమానికి చెప్పి మీకెవరి వల్ల సాయం జరిగింది? అని అడిగాయి. యజమాని తర్వాత చెప్తానన్నాడు.

అప్పటికే గ్రామంలో పిచ్చి కుక్కల బెడద బాగా పెరిగింది. ఎంతో మందిని పిచ్చి కుక్కలు కరవడముతో బొడ్డు చుట్టూ ఇంజక్షన్లు తీసుకున్నారు. గ్రామపంచాయితీ వారు బజారులో కనబడిన ప్రతి కుక్కనూ కాళ్లు కట్టేసి ట్రక్కులో వేసి తీసుకెల్తున్నారు.

రాజయ్య బజారు కెల్తున్నాడు. పంచాయితీవారు అతని కుక్కను పట్టుకున్నారు. అది కుయ్యో-మొర్రో అని గట్టిగా మొరిగింది. రాజయ్య గబాగబా ట్రక్కు వద్ద కెళ్లి "బాబూ ఇది బజారు కుక్క కాదు. నా ఇంటి కుక్క. దాన్ని పెంచుకుంటున్నాను. అని కుక్కను ఇంటికి తీసుకెళ్లాడు. పిల్లికంతా తెలిసింది.

మర్నాడు గ్రామానికి పిల్లుల కోసం సంచార జాతి వారొచ్చారు. రాజయ్య ఇంటి పిల్లి బజారులో వెల్తూంటే బరిశెలతో దాన్ని వెంబడించారు. రాజయ్య అది చూసి సంచార జాతి వాళ్లను ఆపాడు. "ఇది బజారు పిల్లి కాదు, నా ఇంటిపిల్లి. దీన్ని పట్టుకుంటే మీ అంతుచూస్తా" నని బెదిరించి పిల్లిని ఇంటికి తీసుకొచ్చాడు. ఆ విషయం కుక్కకు తెలిసింది.

కాస్సేపాగి కుక్క పిల్లిని పిలిచి "చూశావా తమ్ముడూ! మన యజమానే మనను రక్షించాడు. మన ప్రాణాలు కాపాడాడు" అంది. రెండింటి గర్వం మాయమైంది.

అది విన్న రాజయ్య ఆ రెండింటినీ దగ్గరకు తీసుకుని "మనదంతా ఒకే కుటుంబం. ఒకరినొకరు రక్షించుకోవడం మనందరి బాధ్యత. ఈ విషయంలో ఎవ్వరూ గర్వపడాల్సిన అవసరం లేదు. సుమా!! అన్నాడు నవ్వుతూ.

అప్పట్నుంచి కుక్క, పిల్లి కలివిడిగా ఉంటున్నాయి.

– ఐతా చంద్రయ్య

# లోక జ్ఞానం

అనగనగా ఒక అడవిలో ఒక కోతి, ఒక ఏనుగు స్నేహంగా ఉండేవి. ఈ కోతికి ఒక చిట్టి కోతి, ఏనుగుకి ఒక బుజ్జి ఏనుగు ఉన్నాయి. కోతి తన చిట్టి కోతిని పొట్టకు తగిలించుకుని ఆహారం కోసం ఎండలో బయటకు వెళ్ళేది. ఏనుగు మాత్రం బుజ్జి ఏనుగును ఎండలో ఎక్కడ కందిపోతుందో నని ఇంటివద్దనే ఉంచేది. వస్తూ వస్తూ బుజ్జి ఏనుగు కోసం చెరుకు గడలు, అరటి గెలలు తీసుకువచ్చేది. బుజ్జి ఏనుగు వాటిని తిని నిద్రపోయేది. దాంతో అది బొద్దుగా గున్న ఏనుగులా తయారైంది.



కోతి "మిత్రమా! నువ్వు కూడా నీ బుజ్జి ఏనుగును నీ వెంట తీసుకురావచ్చు కదా! దానికి కొంత లోక జ్ఞానం ఏర్పడుతుంది. శరీరానికి వ్యాయామం కూడా లభించి ఎంతో ఉత్సాహంగా, చలాకీగా ఉంటుంది" అంది.

ఏనుగు "బాబోయ్! ఈ ఎండల్లోనా.. నా బుజ్జి ఏనుగు మరింత నల్లబడుతుంది. దాని అందం తరిగిపోతుంది. నీ చిట్టి నా బుజ్జిలా ముద్దుగా, బొద్దుగా లేదనేగా ఎండలో బయటకు తీసుకు రమ్మంటున్నావు. అది నీడపట్టునే ఉంటుంది. నీ చిట్టిలా బయటకు రావల్సిన ఖర్మ దానికి పట్టలేదు!" అంది. కోతి మౌనంగా ఉండి పోయింది.

ఒక రోజు అడవిని పాలించే మృగరాజు సింహం పుట్టిన రోజు వచ్చింది. ఈసందర్భంగా అడవిలోని జంతువులు, పక్షులు ఆహారం కోసం వెతుక్కోవాల్సిన పని లేదని, అందరూ పుట్టినరోజు వేడుకలకు విచ్చేసి కమ్మటి విందు ఆరగించి పోవాల్సిందిగా అడవంతా చాటింపు కాకితో వేయించాడు.

దాంతో కోతి, ఏనుగు తమ పిల్లల్ని తీసుకుని వేడుకకు బయలుదేరాయి. బుజ్జి ఏనుగు మొదటిసారి

బయటకు వచ్చింది. దానికి అడవంతా వింతగా ఉంది. అది తల్లి పక్కనే భయంగా నడవసాగింది. అవి అలా నడుస్తూ నడుస్తూ ఉండగా దారిలో వాటికి పిల్లి ఎదురైంది. 'మియ్యావ్' అంటూ పలకరించింది. పిల్లిని చూసి బుల్లి ఏనుగు భయంతో తల్లిని కరుచుకుంది.

'బుజ్జీ! అది పిల్లి! మన శత్రువు కాదు. నాకు మంచి స్నేహితుడు!' అంది చిట్టి కోతి. దానికి బయటి స్నేహితులు ఉండడం వింతగా తోచింది బుజ్జి ఏనుగుకి. తను కూడా స్నేహితులను సంపాదించు కోవాలనుకుంది.

అవి అలా నడుస్తూ నడుస్తూ ఉండగా దారిలో వాటికి పులి ఎదురైంది. పులిని చూసి "మియ్యావ్" అని దగ్గరకెళ్లి ఉత్సాహంగా పలకరించింది బుల్లి ఏనుగు. పులికి కోపం వచ్చి పెద్దగా గాండ్రించింది. బుజ్జి ఏనుగు భయంతో పరుగున వెళ్లి తల్లిని చుట్టుకుంది.

'బుజ్జీ! అది పిల్లి కాదు పులి! క్రూర జంతువు. మనం జాగ్రత్తగా ఉండాలి!' అంది చిట్టి కోతి. పిల్లిని పులిని పోల్చుకోలేక పోయినందుకు సిగ్గుపడింది బుజ్జి ఏనుగు.

అవి అలా నడుస్తూ.. నడుస్తూ ఉండగా దారిలో వాటికి కుక్క ఎదురైంది 'భౌ భౌ' అంటూ పలకరించింది. కుక్కను చూసి బుల్లి ఏనుగు భయంతో తల్లిని అతుక్కుంది.

'బుజ్జీ! అది కుక్క! మన శత్రువు కాదు. నాకు మంచి స్నేహితుడు!' అంది చిట్టి కోతి. దానికి బయట ఎంతోమంది స్నేహితులు ఉండడం ఆనందం కలిగింది. తనకూ స్నేహితులుంటే బాగుండు ననుకుంది.

అవి అలా నడుస్తూ నడుస్తూ.. ఉండగా దారిలో వాటికి నక్క ఎదురైంది. నక్కను చూసి భౌ భౌ అని దగ్గరకెళ్ళి ఉత్సాహంగా పలకరించింది బుల్లి ఏనుగు. నక్కకు కోపం వచ్చి పెద్దగా ఊల వేసింది. బుజ్జి ఏనుగు భయంతో తల్లిని వాటేసుకుంది.

'బుజ్జీ! అది కుక్క కాదు నక్క! క్రూర జంతువు. మనం జాగ్రత్తగా ఉండాలి!' అంది చిట్టి కోతి. కుక్కని నక్కని పోల్చుకోలేక పోయినందుకు సిగ్గుపడింది బుజ్జి ఏనుగు.

అవి అలా నడుస్తూ నడుస్తూ వేడుకకు చేరుకున్నాయి. వేడుకలో అంతా చిట్టి కోతికి పరిచయమున్న స్నేహితులే కనిపించారు. అది చెంగుచెంగున గంతులు వేసి ఆనందంతో అల్లరి చేసింది. బుల్లి ఏనుగు మాత్రం భయంతో బల్లిలా ఓ మూల నక్కింది. చిట్టి కోతి మృగరాజును గతంలో చాలాసార్లు చూసింది. అది పరుగున మృగరాజుని చేరుకుని పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పి పాదాలకు నమస్కరించింది. సింహం ఎంతో సంతోషించి చిట్టి కోతికి కానుకలిచ్చింది.

ఇదంతా గమనిస్తున్న ఏనుగుకు తన తప్పు తెలిసింది. కోతి తనవెంట చిట్టికోతిని అడవంతా తిప్పింది. అందుకే దానికి ఎవరు శత్రువో ఎవరు మిత్రుడో తెలిసింది. ఏ ఆహారం తినాలో, ఏ ఆహారం తినకూడదో నేర్చుకుంది. తల్లిని చూసి ఎదుటివారిని ఎలా పలకరించాలో, ఎలా మర్యాద చేయాలో అర్థం చేసుకుంది! అని గ్రహించింది ఏనుగు.

అది కోతిని చేరుకుని 'మిత్రమా! నన్ను క్షమించు. నీ మాట వినకుండా నా బిడ్డను గారాబంగా పెంచాను. దానికి లోకజ్ఞానం అబ్బలేదు. అది నాతో బయటకు వచ్చుంటే లోకజ్ఞానం ఏర్పడేది. నా బిడ్డ అడవిలో తిరగకనే చెడిపోయింది' అని బాధపడింది.

మరుసటి రోజు నుండి చిట్టి కోతితో బుజ్జి ఏనుగును ఆహారం కోసం బయటకు పంపింది ఏనుగు.

–పైడిమర్రి రామకృష్ణ

# ఆత్మ విశ్వాసం

నందన రాజుకు ఇద్దరు కొడుకులు. మొదటి కొడుకు రాజేంద్రుడు, చిన్న కొడుకు విజేంద్రుడు.

విజేంద్రుడు తెలివైనవాడు, స్ఫురద్రూపి అన్నిటిలోను చురుకుగా ఉండేవాడు. కానీ రాజు కాబోయే రాజేంద్రుడు, పెద్ద కొడుకు అందుకు పూర్తి వ్యతిరేకంగా తెలివి తక్కువగా, చురుకు దనం లేకుండా ఉండటం, మూర్ఖుడిలా అందరికీ కనిపించటం రాజుకు బాధ కలిగించేది. అందము తగుమాత్రంగా ఉన్నా రాజుకి ఫరవాలేదుకానీ, విద్యలలో, తెలివిలో వెనకబడి ఉండటం బాధాకరమయ్యింది.

రాజేంద్రుని ఎక్కడయినా గురుకులంలో మంచి గురువు వద్ద ఉంచి, రాజుకు కాబోయే లక్షణాలతో తీర్చి దిద్దించాలని నందనరాజు అనుకున్నాడు.

నందనరాజు అనుకున్నట్లుగాన రాజేంద్రుని, విజేంద్రుని తీసుకుని, గురుకులాలకు బయలు దేరాడు. కానీ చేర్చుకోవటానికి ఎవరూ ఇష్టపడలేదు. ఎందుకంటే రాజేంద్రునిలో రాజయ్యే లక్షణాలు కనపడలేదు. పైనించి భయస్థుడు తెలివి తక్కువవాడు. అట్టివానిని చేర్చుకుంటే సరిదిద్దలేరు సరికదా, ఎదురు రాజుగారు విధించే శిక్షలు కూడా అనుభవించాలి. అందుకే ఏదో ఒక వంక పెట్టి తప్పించుకున్నారు.

చివరికి మహేంద్రుడు అనే గురువు చేర్చుకోవటానికి ఇష్టపడ్డాడు. కానీ, రాజేంద్రుని ఒక్కడినే చేర్చుకుంటానని అన్నాడు. రాజేంద్రుడు అమాయకుడు కాబట్టి ఇద్దరినీ ఒకే చోట కలిపి ఉంచితే, అన్న గురించిన శ్రద్ధ, విజేంద్రుడు కూడా తీసుకుంటాడని ఆశించిన, రాజు నిరుత్సాహ పడ్డాడు. ఎంత అడిగినా గురువు ససేమిరా అన్నాడు.



కానీ విజేంద్రుని ఎవరైనా చేర్చుకుంటారు కాబట్టి, ముఖ్యంగా మహేంద్రుడు ఒప్పుకోక పోవటం వల్ల ఇద్దరినీ చెరోచోట చేర్పించాడు రాజు.

విద్యాభ్యాసం అయిందని ఇరువురు గురువులు తెలిపిన పిదప రాజు వారిని తిరిగి తేవటానికి వెళ్లాడు.

అయితే అత్యంత ఆశ్చర్యకరంగా అన్నింటిలో విజేంద్రుని కంటే రాజేంద్రుడు నైపుణ్యం ప్రదర్శించాడు. కొన్నింటిలో సమానంగా ఉన్నాడు. ఒక రాజుకి

ఉండవలసిన లక్షణాలు అతనిలో పుష్కలంగా కనిపించాయి.

రాజు ఆశ్చర్యానందాలు పట్టలేక పోయాడు. "గురువర్యా! ఇదెలా సాధ్య మయింది? రాజేంద్రుని లాంటి అవివేకిని, అసమర్థునీ ఇంత గొప్పగా మార్చటానికి మీరు చాలా శ్రమపడి ఉండాలి. తమరి ఋణం తీర్చుకోలేనిది" అని పొగడ్తలతో, కానుకలతో ముంచెత్తాడు".

అప్పుడు, మహేంద్ర గురువు "రాజేంద్రుని తీర్చిదిద్దటానికి తానేమీ ఎక్కువ శ్రమ పడలేదని, అందరికీ నేర్పినట్లే అతనికి నేర్పానని, అతని నైపుణ్యత 'సహజమైనదే' అని తెలిపాడు.

అప్పుడు రాజు అంతఃపురములో అతని ప్రవర్తన తెలిపి, మరి ఇది ఎలా సాధ్యం?" అని అడిగాడు.

అప్పుడు గురువు "రాజా కోపగించుకోకుంటే, దీనికి కారణం మీరే" అన్నాడు.

"నేనా? ఎలా?" అన్నాడు రాజు ఆశ్చర్యంగా.

"రాజా! పిల్లల్లో స్వభావ గుణాలు, నైపుణ్యం అందరిలో ఒక్కలా ఉండవు. వారి గుణాలని బట్టి, వాటిని అనుసరించి మనమే వారిలోని నైపుణ్యత వెతికి తీయాలి. ముఖ్యంగా రాజేంద్రుడు విజేంద్రునితో పోల్చుతుండటం వల్ల, రాజేంద్రునిలో భయం, సంకోచం, ఆత్మ న్యూనత ఏర్పడ్డాయి. తను సరిగా చేయకుంటే అందరు నవ్వుతారనో కోప్పడతారనో భయం అతనిలో అంతర్గతంగా ఏర్పడి, అసలు ఏపని ప్రయత్నించటమే మానేశాడు. ఇక్కడ వెక్కిరించే వారు కానీ, విమర్శించేవారుకానీ ఎవరూ లేకపోవటం వల్ల తన విద్యను నిస్సంకోచంగా, వచ్చినట్లు ప్రదర్శించ సాగాడు. నేను సరిచేసేవాడిని. క్రమంగా అతనిలో ఆత్మవిశ్వాసం పెరిగింది. నైపుణ్యతకై ప్రయత్నించి సాధించాడు. ఇప్పుడు ఏదయినా సాహసంతో ధైర్యంతో ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొంటున్నాడు" అన్నాడు గురువు.

రాజు చాలా ఆనందించాడు. ఆయనకి అర్థమయింది. పిల్లల్లో ఎవరి స్వభావ గుణాలు, నైపుణ్యతలు వారికి ఉంటాయి. కాబట్టి తదనుగుణంగా నడవాలి కానీ ఇతరులతో పోల్చటం సరికాదని గురువు అందుకే ఇద్దరినీ ఒకచోట వద్దన్నాడని అర్థమయింది.

**– ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి**


చందదారులుగా చేరండి! బాల చెలిమి చందదారులను చేర్పించండి!

'ఎం.వేదకుమార్ సంపాదకత్వంలో వెలువడుతున్న 'బాల చెలిమి' పిల్లల మాసపత్రిక బాలబాలికలకు చేరడంలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయ, పాఠశాల నిర్వాహకుల, మేధావుల అమూల్య సహకారాన్ని కోరుతున్నాం. చందదారులుగా చేరడంతోపాటు తమకు తెలిసినవారిని చందదారులుగా చేర్పించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం.

**మా చిరునామా :**

BALA CHELIMI
**"CHANDRAM"** 3-6-712/2,
St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029.
Mob: 9030626288
E-mail:desk.chelimi@gmail.com,
www.balchelimi.com

**చందా వివరాలు :**

| | |
|---|---|
| విడి ప్రతి | : రూ. 40 |
| వార్షిక చందా | : రూ. 400 |
| 2 సం॥లకు | : రూ. 750 |

*'బాల చెలిమి' పేరిట నగదు, చెక్ లేదా ఆన్‌లైన్ రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

**ACCOUNT DETAILS :**

| | |
|---|---|
| Bank Name | : Canara Bank |
| A/C No. | : 30101010003714 |
| Branch | : Ashoknagar, HYDERABAD. |
| IFSC Code | : CNRB0013010 |



# పెంగ్విన్



పక్షిజాతికి చెందినా ఎగురలేని పక్షి పెంగ్విన్. పెంగ్విన్ పక్షులను దూరం నుంచి చూస్తే తెల్లని చొక్కా, నల్లకోటు వేసుకున్న మనుషుల్లాగా ఉంటాయి. ఇవి సముద్రపు పక్షులు. పెంగ్విన్‌లు ఎక్కువగా మంచు ఖండమైన అంటార్కిటికాలో ఉంటాయి. పెంగ్విన్‌లలో దాదాపు 17 రకాలున్నాయి. వీటిలో ఎంపెరర్ పెంగ్విన్‌లు 4 అడుగుల ఎత్తు, 36 కిలోల బరువు వరకు ఉంటాయి. పెంగ్విన్‌లు చాలా చక్కగా, వేగంగా నీటిలో ఈదుతాయి. చిన్నగా తెడ్లలాగా ఉండే రెక్కలతో ఇవి నీటి అడుగున ఈదుతాయి. నేలమీద ఇవి గెంతుతూ నడుస్తాయి. మంచుమీద మాత్రం పొట్టమీద పడుకుని జారుతూ పోతాయి. సముద్రంలో నుంచి బయటికి రావడానికి ఇవి గాలిలో ఆరు అడుగుల దూరం వరకు గెంతుతాయి. పెంగ్విన్‌ల ముఖ్య ఆహారం చేపలు. ఇవి వాడిగా ఉండే ముక్కుతో చిన్న చిన్న చేపలను పట్టుకుని తింటాయి.

ఆడ పెంగ్విన్ ఒకే ఒక గుడ్డు పెడుతుంది. తండ్రి పక్షి దానిని పొదుగుతుంది. తండ్రి పెంగ్విన్, గుడ్డును కాళ్ళమీద వేలాడుతున్న చర్మపు పొదల మధ్య వెచ్చగా ఉంచుతుంది. ఆ రెండు నెలలు తండ్రి పెంగ్విన్ ఆహారం తీసుకోకుండా అలాగే నిలుచుని ఉంటుంది. గుడ్డు చీల్చుకుని పెంగ్విన్ బయటకి రాగానే తల్లి పెంగ్విన్ దానికి ఆహారం అందిస్తుంది. ఇలా పిల్ల పెరగడంలో కూడా రెండూ శ్రద్ధ చూపుతాయి.

పెంగ్విన్ పక్షులలో నీలి పెంగ్విన్ చాలా చిన్నది. యిది కేవలం 14 అంగుళాల ఎత్తు మాత్రమే ఉంటుంది. భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే గాల పాగోస్ ద్వీపాలలో ఉండే ఈ పెంగ్విన్‌ను 'గాల పాగోస్' పెంగ్విన్ అంటారు.

## కాలఫలం



ఎండల వచ్చె మీ బావా
ఏమి తెచ్చె మీ బావా

ఎండల వచ్చి మా బావా
పుచ్చపండు తెచ్చె మా బావా

# భలే శ్రీవల్లి

పదేళ్ళ శ్రీవల్లి ఎంతో తెలివైంది. చురుకైంది కూడా. వారం రోజులు బడికి సెలవులు ఇచ్చారు. చాలా రోజుల తర్వాత వాళ్ల అమ్మమ్మ, తాతయ్య వాళ్ళ ఊరికి వచ్చింది. రెండు రోజులు గడిచాయి.

శ్రీవల్లి అమ్మమ్మ వాళ్ళది నాలుగు గదుల ఇల్లు. శ్రీవల్లి ఊరికి వెళ్ళగానే పనిగట్టుకొని గదులన్నీ పరిశీలించింది. అనవసరమైన వస్తువులతో ఇల్లంతా చిందర వందరగా నిండి ఉంది.



శ్రీవల్లి అమ్మమ్మ దగ్గరికి వచ్చి అమ్మమ్మా! ఇల్లంతా అనవసరమైన వస్తువులతో నిండి పోయింది. వాటిని బండి వాడికో, చిత్తుకాగితాల వాడికో అమ్మేస్తే బాగుంటుంది కదా!" అన్నది.

అమ్మమ్మ శ్రీవల్లి మాటలు విని, "సరే నీ ఇష్టం. కాని నువ్వు ఏరిన వస్తువులను నేను చూస్తాను" అన్నది.

వరండాలో ఉన్న తాతయ్య దగ్గరకు వచ్చి "తాతయ్య! నీ వార్తా పత్రికలు, చిత్తుకాగితాలు కూడా తీసి అమ్మేద్దాం." అంది. తాతయ్య ఒకసారి ముసిముసిగా నవ్వుతూ ఆ పిల్లవంక చూచాడు. తర్వాత "నాలుగు రోజులు సెలవులకు వచ్చి నీకెందుకమ్మా ఇదంతా శ్రమ. ఏ వస్తువు ఎలా పనికొస్తుందో తెలియదు కదా! అవి అలాగే ఉండనీ" అన్నాడు.

శ్రీవల్లి తాతయ్యతో, "ఇంట్లో అనవసరమైన వస్తువులు ఉంటే ఇల్లు శుభ్రంగా ఉండదు. వాటిపై దుమ్ము, ధూళి చేరిపోతాయి. అందువల్ల వృద్ధులైన మీరు దగ్గు, దమ్ము చిన్న చితకా రోగాల బారిన పడతారు. కనుక ఛాదస్తం వదిలేయండి. నిజానికి పనికొచ్చే వస్తువులను వాడుకుందాం. కానీ, పనికిరాని వస్తువులు అలాగే ఉండటం వల్ల దుమ్ము ధూళి పేరుకుపోతాయి. కనుక ఈ పనికిరాని వస్తువులను ఏరి అమ్మేద్దాం" అంది.

తాతయ్య, అమ్మమ్మ "సరే నీ ఇష్టం" అన్నారు. శ్రీవల్లి మిగతా సెలవు రోజుల్లోనే అలాంటి పనికిరాని, ఉపయోగించని వస్తువులని అమ్మి పారేసింది. ఇల్లంతా శుభ్రంగా సర్దిపెట్టింది.

పెద్దలిద్దరు శ్రీవల్లి చేసిన పనికి ఆశ్చర్యపోయారు. సెలవులు ముగించుకొని శ్రీవల్లి వెళ్లిపోతుంటే బాధ పడ్డారు. ఎప్పుడూ తమతోనే ఉంటే బాగుండు అనుకున్నారు.

మనకు తెలియదు గాని, మనకు పనికిరాని వస్తువులు ఇతరులకు పనికి రావచ్చు. లేదా ఇవన్నీ ఆయా ఫ్యాక్టరీలకు వెళ్లి ముడి సరుకులు కావచ్చు. తిరిగి రూపాంతరం చెంది కొత్త వస్తువుగా మారి మళ్లీ మన ఇంటికే రావచ్చు. మనకే ఉపయోగపడవచ్చు కదా! ఆలోచించండి. ఆచరించండి మరి!

– వాసాల నరసయ్య

## చెలిమి క్లబ్

చెలిమిక్లబ్‌లో సభ్యత్వం తీసుకోండి
లాభాలు పొందండి.

1. చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రచురించే పుస్తకాలపై ప్రత్యేక తగ్గింపు.
2. మీ ప్రతి పుట్టిన రోజుకు అభినందనలతో అందమైన గ్రీటింగ్ కార్డు.
3. మీలో ఉన్న టాలెంట్‌ను అభివృద్ధి చేసుకోవడానికి క్లబ్ నిర్మాణాత్మక సహకారం అందిస్తుంది.
4. మీ స్కూల్లో, ఊర్లో పిల్లల కార్యక్రమాల వార్తలను చెలిమి సమాచారపత్రికకు పంపడానికి మీరు విలేఖరిగా ఉండవచ్చు.
5. అందమైన మెంబర్‌షిప్ బ్యాడ్జి.
6. మిమ్మల్ని ఆశ్చర్యపరచే బహుమతులు.

### చెలిమి క్లబ్

మెంబర్ షిప్ నెం. : ---------------

పేరు : ---------------------

తండ్రి పేరు : ---------------------

తరగతి : ---------------------

పుట్టినతేదీ : ---------------------

హాబీలు : ---------------------

చిరునామా : ---------------------

---------------------


---------------------

పిన్ : ---------------------

ఇ-మెయిల్ : ---------------------


ఈ వివరాలతో మెయిల్ చేయండి.


బాల చెలిమి ఇ-మెయిల్ :
desk.chelimi@gmail.com



రచన : చొక్కాపు వెంకట రమణ

బొమ్మలు : టి. గంగాధర్




కత్తి చూపి బెదిరించి రాజమ్మ మెడలో కాసుల పేరు లాక్కున్నాడు దొంగ.
ముసలమ్మా! అరిచావో ఛంపేస్తా!
నగ తీసుకొని దొంగ వెళ్ళిపోతునానడు. రాజమ్మపక్కనే ఉన్న పాపకి ఒక ఉపాయం తట్టింది. గట్టిగా నవ్వింది
హా! హా! హా...!
ఏయ్ పిల్లా! ఏమిటా నవ్వు
దొంగగారు! ఆ కాసులపేరు పట్టుకుపోతే... పట్టుకు పోండి! రేపు సంతకి వెళ్లి అయిదు రూపాయలు పడేసి ఇంకోటి తెచ్చుకుంటాం.
?
ఇది బంగారం కాదా?
బంగారమే! అయిదు రూపాలయ బంగారం మా నానమ్మకి నసే కొనిచ్చాను!
బంగారు కాసులపేరును ఇత్తడిదిగా భావించి దొంగ దానిని ముసలమ్మ మీదికి విసిరి కొట్టి విసురుగా వెళ్ళిపోయాడు.
చిట్టితల్లి! దొంగని భలే బోల్తా కొట్టించి నా కాసుల పేరును కాపాడావు.... నీ బుర్ర అమోఘం సుమా!
సమయస్ఫూర్తి ఉంటే చాలు ఆపదలన్నీ దాటెదవు! విశాల బుదయం ఉంటే చలు అందరి మంచిన చాటెదవు!
సమాప్తం!

VOL 12వ వసంతంలో
138 ISSUES నూట ముప్పై ఎనిమిదో సంచిక
పూర్తి చేసుకున్న దక్కన్ ల్యాండ్



## పన్నెండు వసంతాల ప్రస్థానం...

తెలంగాణ ఉద్యమ కాలంలో ఆవిర్భవించిన 'దక్కన్‌ల్యాండ్' మాసపత్రిక 2024 ఫిబ్రవరి సంచికతో 138 నెలలు పూర్తి చేసుకుంది. ఈ కాల వ్యవధిలో తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేసి, పునర్నిర్మాణ అవసరాన్ని చాటి చెప్పేందుకు 'దక్కన్‌ల్యాండ్' ఇప్పటి వరకు వెలువడిన సంచికలను (2012, 2013, 2014, 2015, 2016, 2017, 2018, 2019, 2020, 2021, 2022, 2023) సంకలనాలుగా (12 నెలలకు ఒక సంకలనంగా) రూపొందించి పాఠకుల కోరిక మేరకు అందిస్తున్నాం. భవిష్యత్తులో కూడా వచ్చే సంచికలను సంకలనాలుగా తీసుకు వస్తామని తెలియ జేస్తున్నాం. ఆసక్తి కలవారు ఒక్కో సంకలనాన్ని రూ.400-లకు పొందవచ్చు (పార్శిల్ ఛార్జీలు అదనం).




**సంకలనాలు పొందేందుకు మా చిరునామా:**

ఎడిటర్, 'దక్కన్‌ల్యాండ్'
3-6-712/2, స్ట్రీట్ నెం. 12,
హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029, తెలంగాణ
మొబైల్: 9030626288
Email: desk.deccan@gmail.com
Website: www.deccanland.com

**ఆన్‌లైన్ ద్వారా చెల్లింపుకోసం:**

NAME : DECCAN LAND
BANK : KOTAK MAHINDRA BANK
ACCOUNT NO : 7111218829
IFSC CODE : KKBK0000555
BANK CODE : 000555
MICR CODE : 500485007

కథ

# ఓ రాజ్యం కథ



శ్రీపురం అతి చిన్న రాజ్యం. ఆ రాజ్యపు భూముల్లో వజ్రాలు దొరుకుతాయన్న వదంతి వ్యాపించడంతో, వజ్రాల మీద ఆశతో, ఎన్నో రాజ్యాల రాజులు, తమ సైన్యంతో, ఆ రాజ్యంపై దండెత్తారు. ఫలితంగా, ఆ రాజ్యం సర్వసంపదలను కోల్పోయి, పేద రాజ్యంగా మిగిలిపోయింది. సుసంపన్నమైన తన రాజ్యం, సర్వం కోల్పోయిందన్న బాధతో, ఆ రాజ్యాన్నేలే రాజు అనారోగ్యం పాలయ్యాడు. అతని స్థానంలో, అతని కుమారుడైన వీరభద్రుడిని రాజుని చేశాడు. వీరభద్రుడు తెలివైనవాడు. అతను, పేదరికాన్ని తన రాజ్యం నుండి తరిమికొట్టడమే కాదు, తమరాజ్యానికి పూర్వవైభోగాన్ని తీసుకురావాలను కున్నాడు. అందుకోసం, ప్రజలందరినీ విద్యావంతులని చెయ్యడం ఒక్కటే మార్గం అని తలచి, తానే గురువుగా మారి, వ్యవసాయ విద్య మొదలుకొని యుద్ధవిద్యల వరకు, తను నేర్చుకున్న ప్రతీ విద్యను

వారికి నేర్పించాడు. అంతేకాదు, ప్రతీ ఒక్కరికీ కొత్తగా ఆలోచించడం ఎలాగో నేర్పించాడు. ఆ రాజ్య ప్రజలు, తాము నేర్చుకున్న విద్యలకు, తమ వివేకాన్ని జోడించి, కష్టపడి పని చేయడంతో, అచిరకాలంలోనే, ఆ రాజ్యం మునుపటికన్నా ఎన్నో రెట్లు సుసంపన్నమైన రాజ్యంగా మారింది.

ఇదిలా ఉండగా, పొరుగు రాజ్యమైన మహంతి రాజ్యం, తీవ్రమైన కరువు కాటకాలతో కటకట లాడింది. రాజ్యంలోని ప్రజలు ఆకలితో అలమటించ సాగారు. రోజు రోజుకీ ఆకలిచావులు ఎక్కువయ్యాయి. తన రాజ్య ప్రజల ఆకలి బాధ తీర్చడం కోసం ఏం చేయాలా అని ఆలోచిస్తున్న ఆ రాజ్యపు రాజు ప్రతాపుడికి, శ్రీపురం రాజ్య సంపద గురించి తెలిసింది. అతను వెంటనే ఆ రాజ్యంపై దండెత్తి, వారి సంపదను దోచేయాలను కున్నాడు. ఆ సంపదతో తన రాజ్య ప్రజల ప్రాణాలు కాపాడొచ్చనుకున్నాడు. అయితే, తన వేగుల ద్వారా, శ్రీపురం రాజ్యప్రజల తెలివితేటల గురించి తెలుసుకున్న అతను, అంత తెలివైనవారిని నేరుగా ఎదుర్కోవడం ప్రమాదమని తలచి, ఒక ఉదయం, హఠాత్తుగా, తన సైన్యంతో వచ్చి, ఆ రాజ్యాన్ని చుట్టుముట్టాడు. శ్రీపుర రాజ్య ప్రజల్ని మొత్తం కలిపినా, తన సైన్యంలో పదో వంతు ఉండరని తెలిసిన అతను, ఇక వారు తనకు లొంగిపోక తప్పదనుకున్నాడు. అతను నేరుగా, రాజభవనం ముందుకి వెళ్ళి, అక్కడున్న ద్వారపాలకుడ్ని పిలిచి, "నేను మహంతి రాజ్యపు మహారాజుని, నా సైన్యంతో మీ రాజ్యాన్ని చుట్టుముట్టాను. ఇక మాకు లొంగిపోవడం తప్ప మీకు మరో దారి లేదు. లేదు మీ రాజ్యం మీకు కావాలంటే మాతో యుద్ధం చేసి గెలుచుకోమని నేను చెప్పానని మీ రాజుతో చెప్పు" అన్నాడు.

ద్వారపాలకుడు వీరభద్రుడి వద్దకు వెళ్ళే సమయానికి అతను కొందరు బాలబాలికలకు విద్యాబుద్ధులు బోధిస్తున్నాడు. ద్వారపాలకుడు తెచ్చిన వార్తను విన్న వీరభద్రుడు, ప్రతాపుడ్ని కలిసి మాట్లాడేందుకు వెళ్ళబోయాడు. అప్పుడు ఆయన విద్యార్థుల్లోంచి ఒక బాలుడు, బాలిక లేచి.. "మహారాజా ఈ మాత్రం దానికి మీరు ఎందుకు? ఈ సమస్యను మేము పరిష్కరిస్తాము. మీరు నేర్పిన విద్యను ఉపయోగించే అవకాశం వచ్చింది. దయచేసి మాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి" అన్నారు.

తన విద్యార్థుల ప్రతిభ, తెలివితేటల మీద పూర్తి నమ్మకమున్న వీరభద్రుడు, వారిని ఆశీర్వదించి పంపాడు.

తనకు, తన సైన్యానికి భయపడి, వీరభద్రుడు పరుగుపరుగున వచ్చి తనకు లొంగిపోతాడనుకున్న ప్రతాపుడు, అతనికి బదులు, నిండా పదేళ్లు నిండని ఇద్దరు (పిల్లలు) బాలలు, చిరునవ్వుతో తన వద్దకు రావడం చూసి ఆశ్చర్యపోయాడు.

ఆ పిల్లలు అతని ముందు నిలబడి "మహారాజా నమస్కారం. మీరిలా హఠాత్తుగా మా రాజ్యాన్ని చుట్టుముట్టారంటే మీకు కావలసిందేదో మా రాజ్యంలో ఉందని, అది మీకు తక్షణం కావాలని అర్థం. అంతేనా" అన్నారు.

"అయితే న్యాయంగా మీకు దక్కవలసిన దాని కోసమే మీరిదంతా చేస్తున్నారా లేక అన్యాయంగా మీది కాని దానినేమైనా పొందాలని ఆశిస్తున్నారా? మీకు న్యాయంగా రావలసినదాని కోసమే మీరిదంతా చేస్తున్నట్లయితే, ఇకమీరు ఇలా చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే అది ఏదైనా మేము దాన్ని మీకు సంతోషంగా ఇస్తాం. మా రాజ్యంలో ఏ ఒక్కరం ఇతరుల సొమ్ముకి ఆశపడం. ఇతరులకు మా వల్ల అన్యాయం జరగనీయం. మీరు కూడా అన్యాయంగా మరొక రాజ్యాన్ని దోచుకునే అవివేకులని మేం అనుకోవడం లేదు" అంది బాలిక.

వారి తెలివితేటలు, ధైర్యం, జ్ఞానం చూసి ఆశ్చర్యపోయాడు ప్రతాపుడు. వారి మంచి మాటల్ని అవకాశంగా తీసుకుని, వారు ఇవ్వలేనిది అడిగి వారి రాజ్యాన్ని వారే తనకి అప్పగించేటట్లు చేసుకుందామనుకున్నాడు.

“మీరు చిన్న పిల్లలు కనుక మిమ్మల్ని పెద్దపెద్దవేవీ అడగలేను. కాకపోతే నాకో చిన్న కోరిక ఉంది. అది తీరిస్తే నేను ఈ రాజ్యాన్ని మీకప్పగించి వెళ్తాను. లేని పక్షంలో యుద్ధం తప్పదు” అన్నాడు.

“అదేమిటో సెలవివ్వండి” అన్నారు ఆ బాలలు.

“నాకు వరిచేనులో ఈదే చేపల్ని, వలవేసి పట్టి తెచ్చి ఇవ్వండి. ఆ చేపల్ని మీ రాజ్యపు కానుక అనుకుని, వాటిని తీసుకుని ఆనందంగా వెనుతిరిగి వెళ్తాను” అన్నాడు. ‘ఇక ఏ యుద్ధం చేయకుండానే, ఈ రాజ్యం నా వశమైపోతుంది” అని లోలోన సంబరపడుతూ.

ఆ బాలలు చిరునవ్వు నవ్వి “మహారాజా మీకు చేపల్ని పట్టడం వచ్చా?” అనడిగారు. ప్రతాపుడు, వారివైపు అయోమయంగా చూస్తు “వచ్చు” అన్నాడు.

“అయితే, మాతో రండి” అంటూ అతడ్ని తమ వెంట తీసుకెళ్ళారు. ప్రతాపుడు అయోమయంగానే వారి వెంట నడిచాడు.

ఆ బాలలు, అతడ్ని పొలం వద్దకి తీసుకెళ్ళి, అతని చేతికి ఒక వలను ఇచ్చి, “రాజా మీరడిగినట్లు మేమే చేపల్ని తెచ్చి మీకివ్వొచ్చు. కానీ, అవి మీకు నచ్చుతాయో లేదో. అందుకే మిమ్మల్నే ఇక్కడికి తీసుకొచ్చాం. అదుగో, ఆ వరి పొలాలలో చేపలుంటాయి. మీకు నచ్చినన్ని చేపల్ని పట్టుకోండి. అప్పుడు మీ కోరిక తీర్చామన్న సంతృప్తి మాకుంటుంది” అన్నారు.

ప్రతాపుడు అయోమయంగానే ఆ పొలంలోకి చూశాడు. అంతే ఒక్కసారిగా ఆశ్చర్యపోయాడు. ఆ వరి పొలంలో నిజంగానే చేపల్ని సాగు చేస్తున్నారు. పొలాన్ని రెండు భాగాలుగా చేసి పెద్ద భాగంలో వరిని, చిన్న భాగంలో చేపల్ని సాగు చేస్తున్నారు. ఆ పొలంలో చేపలు చాలా ఆరోగ్యంగా కనిపిస్తున్నాయి. వరిపైరు మరింత ఆరోగ్యంగా కనిపిస్తోంది ‘వరి పొలంలో చేపల పంట’ అనుకున్నాడు ప్రతాపుడు ఆశ్చర్యపోతూ. అంతే కాదు, ఆ పొలం గట్ల వెంబడి, రకరకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు, కూరగాయలు సాగు చేస్తున్నారు. అలా ఆ పొలమంతా రకరకాల పంటలతో నిండిపోయింది. అక్కడ, ఒక్క అడుగు నేల కూడా నిరుపయోగంగా ఉంచబడలేదు.

అదంతా చూసిన ప్రతాపుడికి, అంత చిన్న రాజ్యం అత్యంత సుసంపన్న రాజ్యం ఎలా అయ్యిందో అర్థమైంది. అతను వెంటనే, ఆ బాలలతో “విద్య, వివేకం వల్ల ఒక రాజ్యం ఎంత అభివృద్ధి చెందగలదో నాకర్థమైంది. ఇక నేను యుద్ధాన్ని విరమించు కుంటున్నానని మీ రాజుగారితో చెప్పండి. అలాగే, దయచేసి, నన్నూ తన విద్యార్థిగా స్వీకరించమని కోరానని, కరువు నుండి నా రాజ్యాన్ని రక్షించుకునే మార్గాన్ని చూపించమని వేడుకున్నానని చెప్పండి. ఆ గురువుగారి దర్శనం కోసం ఈ నూతన విద్యార్థి వేడుకున్నాడని చెప్పండి” అన్నాడు.

ఆ బాలలు ఆనందంగా వెళ్ళి, ఈ విషయాన్ని వీరభద్రుడితో చెప్పారు. వీరభద్రుడు సంతోషించి, ప్రతాపుడ్ని తన శిష్యుడిగా స్వీకరించి, తనకు తెలిసిన అన్ని విద్యలు నేర్పాడు. అంతేకాదు, కరువుతో అలమటిస్తున్న మహంతి రాజ్యాన్ని ఆదుకున్నాడు.

ప్రతాపుడు, తాను నేర్చిన విద్యల్ని తన రాజ్య ప్రజలకు నేర్పించాడు. అనతి కాలంలోనే ఆ రాజ్యం కూడా సస్యశ్యామలంగా మారింది. మహంతి రాజ్య ప్రజలంతా వరి పొలంలో సాగు చేసిన చేపల్ని తింటూ ఆనందంగా బ్రతికారు.

– డా॥ సిరి

# అలా చూడు చెల్లాయ్ !



పాపాయీ! కదలిరా!
పరుగు తీసి తరలిరా!
బడి దాపున తోటలో
భలే వింతలున్నవి రా! "పాపాయీ!"

పళ్ళ చెట్లు పూల చెట్లు
పక్షులు కోకొల్లలు!
వింత సోయగాలు చూడు!
విరుల రంగులెన్నో చూడు! "పాపాయీ!"

కుదురుగా పక్షులన్ని
కూర్చుకున్న గూళ్లు చూడు!
కలిసి మెలిసి 'చెలిమి'తో
మెలగుతున్న తీరు చూడు! "పాపాయీ!"

పాట పాడు కోయిలలు
ఆటలాడు నెమళ్లు
అరమరికలు తెలియవు
అహంకార మెరుగవు!! "పాపాయీ!"

అలా చూడు చెల్లెలా
అరవిరిసిన గులాబీలు!
చక్కని ఆ పువ్వులకు
పక్కన ముళ్లున్నవి! "పాపాయీ!"

మొగల పొదల మాటున
పొంచెను మిన్నాగులు!
సింగారపు రీతిలో
చిత్రమైన లోతులు! "పాపాయీ!"

'మల్లెతీగ' సొగసరి
భలే గొప్ప గడసరి
ఎంత యెత్తు పందిరైన
ఎగబాకీవ నేర్పరి!
పట్టుపట్టి పైకి పోవు
కిటుకు యెవరు నేర్పరి! "పాపాయీ!"



– గాలి ప్రభావతి

# టంగ్ యంగ్

చాలా కాలం క్రితం చైనా దేశంలో టంగ్ యంగ్ అనే పదేళ్ళ కుర్రవాడు ఉండేవాడు. ఒక అవిటి తండ్రి తప్ప అతనికి నా అనేవాళ్ళు ఎవరూ లేరు. ఆ అవిటి తండ్రి కూడా ఎప్పుడూ ఏదో ఒక రోగంతో అవస్థ పడేవాడు. రోజంతా కుక్కి మంచంలో పడుకొని మూలుగుతూప ఉండేవాడు. దాంతో సంసార భారమంతా పాపం టంగ్ యంగ్ మీద పడింది.

పసివాడయినా టంగ్ యంగ్ అల్లరి చిల్లరిగా తిరిగేవాడు కాదు. తోటి పిల్లలంతా ఆటపాటలతో కాలక్షేపం చూస్తూ ఉంటే, టంగ్ యంగ్ మటుకు ఎక్కడో అక్కడ కూలీ చేసి నాలుగు డబ్బులు గడించేవాడు. ఆ డబ్బుతో తండ్రి కొడుకుల పొట్టలు గడిచేవా. కొద్దోగొప్పో మిగిలితే అది తండ్రి మందులకు ఖర్చుయి పోయేది. కొంతకాలం ఇలా గడిచింది. టంగ్ యంగ్ తండ్రికి రోగం మరి ముదిరిపోయి ఆయన చచ్చిపోయాడు.

తండ్రి అంత్యక్రియలు చెయ్యడానికి టంగ్ యంగ్ దగ్గర చిల్లిగవ్వ కూడా లేదు. అమ్మడానికి కూడా ఇంట్ల ఏమీలేవు. అందుకే టంగ్ యంగ్ తన్నుతాను ఒక పొరుగూరి ధనిక వర్తకుడికి అమ్మేసుకొన్నాడు.

తన దగ్గర జీతం లేకుండా మూడు సంవత్సరాలు వెట్టి చాకిరి చెయ్యాలన్న షరతు విధించి, ఆ వర్తకుడు టంగ్‌యంగ్‌కు కావలసిన డబ్బు ఇచ్చాడు. ఆ డబ్బుతో టంగ్ యంగ్ తండ్రి అంత్యక్రియలు జరిపాడు. తరవాత పొరుగూరి వర్తకుడి బానిసగా కుదరడానికి బయలుదేరాడు.

పొరుగూరికి వెళ్ళాలంటే అడవిదాటి వెళ్ళాలి. ఒంటరిగా అడవిలో నడుస్తున్న టంగ్ యంగ్‌కు భయం వేసింది. అడవిలో తనను ఏ సింహమో, పులో మింగేస్తుందని గజగజ వణికిపోయాడు. అలాభయంతో బిక్కచచ్చిపోయి అడుగులో అడుగు వేసుకొంటూ పోతున్న అతని దగ్గరికి ఎక్కడినుంచో ఒక కుక్క వచ్చింది. ఆకుక్కను చూడగానే టంగ్ యంగ్‌కు ప్రాణం లేచి వచ్చింది. ఆప్యాయంగా దాని మెడ కౌగలించుకొన్నాడు. క్కు కూడా ప్రేమగా అతని చెంపలను నాకింది. అడవిలో తనకు నేస్తం దొరికినందుకు టంగ్ యంగ్ మురిసిపోయాడు. అతనికి కొండంత ధైర్యం



వచ్చింది. అడవిదాటి ఆ వర్తకుడి ఇంటికి వెళ్ళాడు.

టంగ్ యంగ్‌తో ఉన్న కుక్కను చూసి వర్తకుడు మండి పడ్డాడు. కుక్క అతనితో ఉండటానికి ససేమిరా వల్లకాదన్నాడు. టంగ్ యంగ్‌కి ఏడుపు వచ్చింది. కుక్కను కూడా తనతో ఉండనివ్వమని వర్తకుడి కాళ్లా వేళ్లా పడి బ్రతిమాలాడు.

“నీకు నేత పని వచ్చా?” అడిగాడు వర్తకుడు.

‘‘మా ఊళో& ఉన్నప్పుడు, ఎక్కువకాలం ఒకసాలెవాడి దగ్గరే కూలీ చేశాను” అన్నాడు టంగ్ యంగ్.


అయితే సరే. నేను నూలు ఇస్తాను. మూడు రోజుల్లోగా నాకు 30 గజాల బట్ట నేసి ఇవ్వాలి. అలా నేసి ఇస్తే నీ కుక్క నీతో ఉంటుంది. లేకపోతే దాన్ని అడవిలోకి తరిమేస్తాను”. అన్నాడు.

30 గజాల బట్ట నేయడం మాటలతో అయ్యేపని కాదు. ఇంకో మనిషి తోడు లేకుండా అసలు వీలుకాదు. అందుకే వర్తకుడికి ఏం సమాధానం ఇవ్వాలో, టంగ్ యంగ్‌కి పాలుపోలేదు. ఇంతలో కుక్క అతని అరచేతిని ప్రేమగా నాకింది. దాంతో అతని చేతుల్లోకి కొత్త శక్తి వచ్చినట్లు అయింది.ప వెంటనే టంగ్ యంగ్ వర్తకుడి షరతుకు ఒప్పుకొన్నాడు.

టంగ్ యంగ్ రోజంతా పొలంలో, ఇంట్లో పనిచెయ్యాల్సివచ్చేది. పగలంతా చాకిరి చేసిన టంగ్‌యంగ్ రాత్రి అయ్యేసరికి బాగా అలసి పోయేవాడు. నిద్ర కూరుకుపోతున్న కళ్లతో నేత గదిలోకి వచ్చేవాడు. బట్ట నేద్దామని మగ్గం దగ్గర కూర్చునేవాడు. నిద్ర ఆపుకోలేక పోయేవాడు. మగ్గంమీద పడి అలాగే నిద్రపోయేవాడు. తెల్లగా తెల్లవారాక అతనికి మెలకువ వచ్చేది. వెంటనే పొలంలోకి పరిగెత్తేవాడు.

రెండు రోజులు ఇలా గడిచిపోయాయి. తెల్లవారితే వర్తకుడికి నేసినప బట్టను ఇవ్వాలి. లేకపోతే కుక్కనుక తరిమేస్తాడు. టంగ్ యంగ్‌కి ఏం చెయ్యాలో తోచలేదు. కాసేపు కుక్కను కౌగలించుకొని ఏడ్చాడు. తరవాత నేత పని మొదలు పెట్టాడు. కాని నిద్రముంచుకు వచ్చింది. అలాగే మగ్గం మీద నిద్రపోయాడు. అయితే రాత్రంతా మగ్గం తిరుగుతున్నట్లు, బట్టతయారవుతున్నట్టు, అతను కలలు కంటూనే ఉన్నాడు.

తన చెంపలను ఎవరో నాకుతున్నట్లనిపించింది. టంగ్‌యంగ్‌కి. వెంటనే అతనికి మెలకువ వచ్చింది. ఎదురుగా తనకుక్క కనిపించింది. రాత్రంతా నిద్రపోయినందుకు తనను తాను తిట్టుకొన్నాడు. కుక్కకి తనకూ ఋణం తీరిపోతున్నందుకు, ఎక్కడలేని బాధా కలిగింది. దాన్ని కౌగలించుకొని భోరున ఏడ్చాడు. కుక్క



తన నాలికతో టంగ్ యంగ్ కన్నీళ్లు తుడిచింది. మూతితో పొడిచి అతని దృష్టిని మగ్గం వైపు మళ్లించింది. మగ్గం వైపు చూసిన టంగ్ యంగ్ ఆశ్చర్యానికి అంతులేదు. చక్కగా నేసిన బట్ట మగ్గం పక్కనే మడత పెట్టి ఉంది.

ఇంతలో తలుపు చప్పుడయింది. టంగ్ యంగ్ తలుపు తీశాడు. ఎదురుగా అతని యజమాని నించుని ఉన్నాడు. అతని చేతిలో కుక్కను కట్టెయ్యడానికి ఒక గొలుసు కూడా వుంది. గదిలోకి వచ్చిన యజమాని కూడా ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. మగ్గం దగ్గర ఉన్న బట్టను ఒక్క అంగలో వెళ్లి అందుకొన్నాడు. గబగబా తన మూరతో బట్టను కొలిచి చూసుకున్నాడు. సరిగ్గా 30 గజాలూ ఉంది. ఆ బట్టను చంకలో పెట్టుకొని బయటకుపోయాడు.

ఇలా కొన్ని రోజులు గడిచిపోయాయి. ఒకనాడు వర్తకుడు లంగ్ యంగ్‌ను పిలిచాడు. అతనికి ఒక పెద్ద మూట అందించాడు. 'చూడు, ఈ మూటలో పట్టుదారపు కండెలు ఉన్నాయి. వచ్చేవారం నాటికల్లా నాకు 50 గజాలా పట్టుబట్ట కావాలి. అలా బట్టతయారు చేసి ఇచ్చావో, నిన్నూ నీకుక్కనీ వదిలేస్తాను. లేకపోతే నీ సంవత్సరాలకు బదులు 6 సంవత్సరాలు నా దగ్గర వెట్టిచాకిరి చెయ్యాల్సి వస్తుంది' అన్నాడు.

టంగ్ యంగ్‌కి నోట మాట రాలేదు. మౌనంగా ఆ దారపు కండెలు అందుకొన్ని వెళ్లిపోయాడు. వర్తకుడు సంతోషంతో చంకలు గుద్దు కొన్నాడు. ఒకవేళ టంగ్ యంగ్ 50 గజాల పట్టబట్టను తయారు చెయ్యగలిగితే అమ్మి వచ్చిన డబ్బుతో అతను మంచి వయసులో ఉన్న 10 మంది బానిసలను కొనుక్కోవచ్చు. టంగ్ యంగ్ గనక బట్టను నెయ్యలేకపోతే అతనిచేత మరో మూడు సంవత్సరాలపాటు చక్కగా చాకిరి చేయించుకోవచ్చు. ఎటు చూసినా అతనికి లాభమే.

టంగ్ యంగ్‌కి రోజంతా ఇంట్లోనో, పొలంలోనే పనితో సరిపోయేది. రాత్రి అయ్యేసరికి ఒళ్లంతా హూనమయ్యేది. ఆవురావురు మంటూ నాలుగు ముద్దలు తిని, నేతగదిలోకి పరిగెత్తేవాడు. ఎంత ఆపు కొందామనుకొన్నా కళ్లు మూతలు పడిపోయేవి. ఇలా ఆరు రోజులు గడిచి పోయాయి. తెల్లవారితే వర్తకుడికి 50 గజాల పట్టు బట్ట ఇవ్వాలి. లేకపోతే తను తన నేస్తం లేకుండా ఒంటరిగా ఇక్కడ ఆరు సంవత్సరాలు గొడ్డు చాకిరీ చెయ్యాలి.

ఈ ఆలోచనరాగానే టంగ్ యంగ్ చెంపల మీద కన్నీళ్లు జారాయి. వెక్కి వెక్కి ఏడ్చాడు. ఇంతలో జ్ఞాపకం వచ్చారు. వెక్కి వెక్కి ఏడ్చాడు. ఇంతలో తలుపు తోసుకొని అతని కుక్క ఆ గదిలోకి వచ్చింది. టంగ్ యంగ్ కుక్కను కౌగలించుకొని పెద్దగా ఏడ్చాడు. తరవాత మగ్గం దగ్గర కూర్చున్నాడు. కాస్త బట్ట నేశాడు. అది బాగా రాలేదు. కోపంతో, దుఃఖంతో జుట్టు పీక్కునానడు. అలాగే మగ్గం మీద పడి నిద్రపోయాడు.

తలుపు దడ దడ లాడటంతో టంగ్ యంగ్‌కి మెలకువ వచ్చింది. బితుకు బితుకు మంటూ వెళ్ళి తలుపు తీశాడు. లోపలికి వచ్చిన వర్తకుడికి మగ్గం దగ్గర ధగ ధగ మెరిసిపోతున్న పట్టుబట్ట కనిపించింది. ఆశ్చర్యంతో అతడు తల మునకలయ్యాడు. గబగబా బట్టను కొలుచుకున్నాడు. సరిగ్గా 50 గజాలూ వుంది.

"సరే, నేను మంచివాణ్ణి కాబట్టి, అన్న మాట నిలబెట్టుకొంటున్నాను. నువ్వు, నీకుక్క మీ ఇష్టం వచ్చిన చోటికి పొండి" అన్నాడు.

టంగ్ యంగ్‌కి బట్ట ఎలా తయారయిందీ అర్థంకాలేదు. అయినా దాన్ని గురించి ఆలోచిస్తూ అక్కడ నిలవ బుద్ధికాలేదు. వెంటనే కుక్కను తీసుకొని బయటకు పరిగెత్తాడు.


టంగ్ యంగ్, కుక్క అడవిలో రెండు రోజులు నడిచి అతని ఊరికి దగ్గరగా వచ్చారు. ముందు నడుస్తున్న టంగ్ యంగ్ చొక్కాను, తన నోటితో లాగి కుక్క అతన్ని ఆపింది. టంగ్ యంగ్ వెనక్కి తిరిగాడు.

"టంగ్ యంగ్! నేను మామూలు కుక్కను కాను. దేవలోకపు కుక్కను. నువ్వు అడవిలో భయపడుతుంటే జాలివేసి, నీకు తోడుగా వచ్చాను. వర్తకుడి మగ్గంమీద బట్టలు నేసింది కూడా నేనే" అంటూ కుక్క అతనికి ఒక మూట అందించింది. ఆ మూటలో 50 గజాల పట్టు బట్ట ఉంది. దాని మీద జరీ అల్లిక ఉంది.

టంగ్ యంగ్ తన కళ్లను, చెవులను కూడా నమ్మలేకపోయాడు. కుక్క మెడను ఆప్యాయంగా కౌగలించుకొని దానిని ముద్దు పెట్టుకొన్నాడు.

కుక్క అతని చెంపలను ప్రేమగా నాకింది. "టంగ్ యంగ్! ఈ బట్టను అమ్ముకొని, వచ్చిన డబ్బుతో ఏదన్నా వ్యాపారం చేసుకో. నీలాంటి మంచి కుర్రవాడికి, ఎప్పటికీ మంచే జరుగుతుంది" అంటూ అడవిలకి వెళ్లి పోయింది.

**-సురేష్ ఆత్మారామ్**



# ప్రాక్టికల్ జోక్

మార్క్‌ట్వేయిన్ చాలా పెద్ద పేరున్న రచయిత. అంతేకాదు మంచి చమత్కారి కూడా. ఆయన చమత్కారానికి ఈ కింది కథ అద్దం పడుతుంది.

ఒకసారి మార్క్‌ట్వేయిన్ గుర్రపు పందాలు ఆడటానికి పొరుగూరు వెళ్లాడు. సాయంత్రం అయ్యేసరికి పందాలు ముగిశాయి. గెలిచిన వాళ్లు గంతులు వేస్తూ ఉంటే, ఓడిపోయిన వాళ్ళు బిక్కుమొహాలు వేసుకొని దిక్కులు చూస్తున్నారు. మార్క్ ట్వేయిన్ జనాన్ని తోసుకుంటూ బయటకు వచ్చాడు. బయట ఆయనకు చిన్ననాటి నేస్తం ఒకడు కనిపించాడు.

"మార్క్‌ట్వేయిన్! ఈ రోజు పందాల్లో నా డబ్బు మొత్తం ఊడ్చుకు పోయింది. చిల్లి గవ్వకూడా మిగల్లేదు. నువ్వు నాకు కనీసం రైలు టిక్కెట్టు కొనిపెడితే ఇల్లయినా చేరుకుంటా" అని బావురు మన్నాడు.

"అరె అలాగా! నా పనీ అంతే అయింది. ఇవ్వాళ్టి పందాలు నాకూ అచ్చిరాలేదు. డబ్బంతా పోయింది. అయితే ఒక టిక్కెట్టుకు సరిపోయే డబ్బు మటకు నా దగ్గర వుంది. ఒక్క టిక్కెట్టుతో ఇద్దరం ఎలా ప్రయాణం చెయ్యాల మబ్బా" అని మార్క్‌ట్వేయిన్ కాసేపు ఆలోచించాడు. తరవాత ఇలా అన్నాడు.

"ఒకపని చేద్దాం. నేను సీటు మీద కూర్చుంటాను. నువ్వు సీటుకింద దాక్కో. నా కాళ్ళు అడ్డం పట్టి, నువ్వ ఎవరికి కనిపించకుండా జాగ్రత్త పడతాను".

"సరే అలాగే చేద్దాం" అన్నాడు ఆ మిత్రుడు. ఇద్దరూ రైల్వే స్టేషన్‌కు వెళ్ళారు. మిత్రుడిని ప్లాట్‌ఫాం మీదకి వెళ్లమని చెప్పి మార్క్‌ట్వేయిన్ టిక్కెట్లిచ్చే కిటికీ దగ్గరికి వెళ్ళాడు. మార్క్‌ట్వేయిన్ రెండు టిక్కెట్లు కొన్నాడు. అతను అతని మిత్రుడు రైలు ఎక్కారు. రైలు కదలగానే మార్క్‌ట్వేయిన్ మిత్రుడు సీటు కింద దాక్కున్నాడు. అతను ఎవరికీ కనిపించకుండా మార్క్‌ట్వేయిన్ కాళ్లు అడ్డంపెట్టాడు.

రైలు కొంత దూరం వెళ్ళింది. ఇంతలో ఆ పెట్టెలోకి టిక్కెట్టు కలెక్టర్ (టి.సి.) వచ్చాడు. మార్క్‌ట్వేయిన్ జేబులోంచి రెండు టిక్కెట్లు తీసి ఆ టి.సి.కి ఇచ్చాడు. ఆ టి.సి. మార్క్‌ట్వేయిన్ మొహంలోకి ఎగాదిగా చూసి "రెండో ప్రయాణికుడు ఎవరు?" అన్నాడు.

"నా మిత్రుడు లెండి. వాడు కొంచెం తల తిక్కరకం. సీటు మీద కూర్చుని ప్రయాణం చేయడం వాడికి ఇష్టం ఉండదు. ఎప్పుడూ సీటు కిందే కూర్చుని ప్రయాణిస్తాడు". అని పెద్ద గొంతుకతో అరిచి చెప్పి కాళ్ళు పైకెత్తాడు. సీటుకింద నక్కి కూర్చున్న అతని మిత్రుణ్ణి అందరూ వెర్రి వెంగళప్ప కింద జమకట్టి ఘొల్లున నవ్వారు.

# వృక్షో రక్షతి రక్షితః

"తాతయ్యా!" ఇంటి గుమ్మంలోకి రాక ముందే సంబరంతో పరుగెత్తుకొస్తున్నాడు పరమేశ్వర్ మనవడు తొమ్మిదేళ్ల రాహుల్.

వరండాలో వాలు కుర్చీలో కూచున్న తాతయ్య ఆశ్చర్యంతో చూసేస్తున్నంతలోనే "తాతయ్యా! స్వాతంత్రదినోత్సవ సందర్భంలో జరిపిన కప్ప గంతుల ఆటల పోటీలో నాకు ఫస్టుప్రైజు. ఇదిగో బంగన్ పండ్ల మామిడి మొక్క" అంటు తన తాతయ్య చేతిలో పెట్టాడు ఆ మొక్క సంచీని.

అది చూసి "ఓ ఓ బాగుంది బిడ్డా! ఎక్కడ నాటుదాం? మన ఇంటి వెనకాలున్న పెరట్లో నాటుదామా?..."



"అవును తాతయ్యా!"

"వేసవికాలం రాగానే ఉక్క బోస్తాందిరా, ఈ డాబా ఇంట్లో ఉండ లేకపోతున్నానురా, ఏసీ ఏమో పడ దాయే, పోనీ విసరకర్ర లేమైనా ఉన్నా యంటే అవి దొరకడం లేదు, ఓ చెట్టుంటే బాగుండేదిరా!"

"మొక్క పెద్దదవగానే నీడతోపాటు చల్లని గాలినిస్తుంది."

"అవున్రా మనవడా! మనకు ప్రాణ వాయు నిస్తుంది. అంతేగాక దీని కొమ్మలకు ఊయలలు కట్టి ఏంచక్కా ఊగవచ్చు. అలా గాలిలో నీవూ మీచెల్లాయి ప్రణతి, మీ నానమ్మ ఇలా అందరం తేలియాడ వొచ్చు..."

"అవును మన సమస్యలన్నిటికీ చెట్లే దారి చూపిస్తాయటా తాతయ్యా! ఇవాళ్ల మాబడిలో స్వాతంత్ర దినోత్సవానికి పర్యావరణ పరిరక్షణ అధికారి ముఖ్య అతిథిగా వచ్చి ఎన్నో విషయాలు చెప్పారు తెల్సా?"

"ఏమని చెప్పాడేంటి?" అని తాతయ్య అడిగితే

"పిల్లల్లారా! రేపటి భవిష్యంతంతా మీదే, మీ నుండి ఓ రాష్ట్రపతో, ప్రధానమంత్రో, డాక్టరో, ఇంజనీరో, ఉపాధ్యాయులో కావొచ్చు. అయితే అదెప్పుడూ మీరంతా ఆరోగ్యవంతమైన వాతావరణంలో ఉన్నప్పుడే సాధ్యం. అలా ఉండాలంటే కాలుష్యంలేని ప్రాణవాయువు కావాలి.

ప్రతి మనిషికి రోజుకు అయిదు వందల యాబది లీటర్ల ప్రాణవాయువు కావాలి. దాన్ని ఖరీదు చేయాలంటే కనీసం 2500/–రూపాయలవుతుంది. అంటే సంవత్సరానికి తొమ్మిది లక్షల ఖర్చు. సరాసరిగా ఒక మనిషి జీవిత కాలానికి కనీసం ఆరు కోట్ల రూపాయల ఖర్చు. అదే ఒక చెట్టు దాని జీవిత కాలంలో కనీసం ముగ్గురి మనుషులకు సరిపోయేంత ఆక్సిజను అందిస్తుంది. అంటే దీని విలువ ఎంత గొప్పదో చూడండి.

సకాలంలో వర్షాలు కురువాలన్నా, భూవాతావరణం చల్లగుండాలన్నా, మనమే గాక ఫ్యాక్టరీలు, మోటారు వాహనాలు వదిలే బొగ్గుపులుసు గాలిని పీల్చుకొని ఆక్సిజన్ వదిలే చెట్లను ముమ్మరంగా పెంచాలి. అపుడే, అందరం హాయిగా, ఆరోగ్యంగా బ్రతుకగలం. ఇది మన అందరి బాధ్యతగా తెల్సుకొని

ఇంట్లో ఎంతమంది సంఖ్య ఉంటే దానికి రెట్టింపుగా మొక్కలు నాటాలి. అందుకే “వృక్షాలుంటేనే సద్గతి లేదంటే అధోగతి” అని చెప్పారు.

“అవును బిడ్డా! ఆయన చెప్పింది నిజమే. ఇపుడు నేను కూచున్న ఈ కుర్చీ, అదిగో ఆ మంచం, ద్వారం దాని తలుపులూ, కిటికీలు, నీవు రాసుకునే టేబుల్, పెంకుటిండ్లకుండే వాసాలు, ఎడ్లబండ్లూ, ఓడలూ, నావలూ ఇలా అన్నీ ఆ చెట్టు కాండం కొమ్మలతోనే...”

తాతయ్య మాటలు పూర్తవ్వకముందే “అంటే ఈ మొక్క పెరిగి చెట్టై ఇలా

ఉపయోగపడ్తుందా? తాతయ్యా!” అంటు ఐదు సంవత్సరాల వయస్సున్న మనవరాలు వరండాలకొస్తూ అడుగుతోంది.

‘అవునమ్మా! మొన్న వారం క్రితం టివిలో చూశా. మన మాజీ రాష్ట్రపతి కలాం గారంట రోజూ తన ఇంటి పిట్టగోడమీద తిండి గింజలేస్తే ఏంచక్కా పిచ్చుక లొచ్చి తిని వెళ్లేవే గాని, ఆ చుట్టు పక్కలెక్కడా గూడు పెట్టుకొని ఉండటం లేదట. అదే తన పెరట్లో పండ్ల మొక్కలూ, పూల మొక్కలూ నాటి పెంచితే పిచ్చుకలే కాదు, రామచిలుకలూ, కోకిలలూ, పావురాలూ, ఉడుతలూ, సీతాకోక చిలుకలు, తుమ్మెదలే కాదు, తేనె టీగలు తేనె తెట్టను పెట్టడం ప్రారంభించాయట. పక్షుల కిలకిలలు కోకిలల కుహ కుహూలు ఎంతో అలరించేవట. ఇలా తన స్వానుభవంలో శరబంధం మిత్రులందరికీ చెప్పాడట మొక్కలు నాటండీ మీ మనసునానంద పర్చుకోండి అని” చెప్పింది అక్కడి కొచ్చిన రాహుల్ నానమ్మ.

“మరి ఇన్నాళ్లెందుకు చెప్పలేదేం నానమ్మ!” అని రాహుల్ ప్రశ్న. “మరిచిపోయానమ్మా! నాకు మతి మరుపొచ్చేసిందిరా! అయినా మీ తాతయ్య వొంట్లో బాగులేదు. పైగా మీ నాన్నేమో తెల్లార్లు లేచిన్నుండీ ఉరుకులూ పరుగులేనాయే...”

నానమ్మ మాటల మధ్యే కల్గించుకుంటు “నేనెప్పటి నుండో చెప్తూనే ఉన్నా రసాయనాలు చల్లిన కూరగాయల కన్నా మన పెరట్లో పెంచుకునే కూరగాయలు ఆరోగ్యమని, పెరట్లోనే ములక్కాయ, కరివేపాకు, మొక్కలు నాటుకుందామని. పండుగ పబ్బాలకు మావిడి తోరణాల ఆకులకోసం పరిగెత్తే కన్నా మన పెరట్లోనే ఓ చెట్టు పెట్టుకుంటే సరిపోతుందంటే ఊహు ఎవ్వరు వినిపించుకోనైతిరి.” అంటూ రాహుల్ తల్లి కృష్ణవేణి వచ్చింది.

“ఈ చెట్ల వల్ల గాలీ, నీడ లభించడమే కాదు చెట్లలో ఎన్నో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. వీటి బెరల్లూ, వ్రేళ్లూ, కాయలు, ఆకులూ, పండ్లూ, గింజలూ, పూలూ, మొగ్గలూ ఇలా చెట్టులోని ప్రతి భాగం ఎన్నో రోగాలకు వైద్యంగా ఉపయోగ పడ్తాయి బిడ్డా!” అని తాతయ్య చెప్తుంటే.

“అందుకేనేమో గత సంవత్సరం తిరుపతి కెళ్లినప్పుడు కొండమీద అక్కడక్కడ “వృక్షోరక్షతి రక్షితః” అన్న రాతలు కనబడ్డాయి”.

“అవున్రా రాహుల్ దానర్థమేంటో తెల్సా! వృక్షాలను నీవు రక్షిస్తే అవి నిన్ను రక్షిస్తాయి అని...”

“ఓ అలాగా! మన ఇంట్లో నాతోబాటు మొత్తం అర్గురం ఉన్నాం కదా! తలా రెండు మొక్కలు నాటి, వాటిని పెంచితే అవి చెట్లైతే వాటి కొమ్మలకు ఊయలలు కట్టి ఊగొచ్చు. రామచిలకల పలుకులు తుమ్మెదల ఝుమ్మనే నాదాలూ వినవచ్చు భలే భలే” అంటు గంతు లేస్తోంది ప్రణవి సంబరంగా.

“ఏది ఏమైనా నేను చేయని మంచి పనిని బహుమతిగా తెచ్చుకొని తెచ్చావురా నాన్నా! రేపెల్లాగో ఆదివారం సెలవేకదా! మండల ఆఫీసులో మొక్కలను ఉచితంగానే ఇస్తున్నారట. అందులో మనకిష్టమైన మొక్కలను తెచ్చి నాటేద్దాం. ఒక్కొక్క మొక్కకు ఒక్కొక్కరి పేరు పెట్టి బాధ్యత తీసుకుందాం. మన పెరటిని పచ్చదనంతో నింపేద్దాం.” అంటూ రాహుల్ నాన్న అశోక్ తన కొడుకు తెచ్చిన బంగన్‌పల్లి మొక్కను పెరట్లో నాటడానికి వెళ్తుంటే తనతోబాటు పిల్లలూ వెళ్లారు గంతులేస్తూ ఉత్సాహంగా ఉల్లాసంగా.

– దారం గంగాధర్



# జీవిత సత్యం

సూరసేనుడనే మహారాజు చాలా గొప్ప వాడు. తన రాజ్యంలోని ప్రజలందరిని కన్నబిడ్డ లాగా చూసుకునే వాడు. ఇతని పరిపాల నలో రాజ్యం చాలా సుభిక్షంగా ఉండేది. ప్రజలు ఎవరి వృత్తులని వారు సక్రమంగా చేసుకునేవారు.

అలా పరిపాలన కొనసాగిస్తున్న ఆ మహారాజుకు ఓసారి ఒక కోరిక కలిగింది. గొంగలి పురుగు, సీతాకొక చిలకగా ఎలా అవుతుందో చూడాలను కున్నాడు. తన ఉద్యానవనంలో కొన్ని చెట్లకి గొంగలి పురుగులు ఉండడం చూసి పంట పండింది అని అనుకొని రోజు వచ్చి చూస్తూ ఉండేవాడు. ఆ గొంగలి పురుగులు ఒకరోజు ఏమో గూడు కట్టుకొని ఉండేవి, మరలా వచ్చి చూసేసరికి సీతాకోక చిలుకలై ఎగిరిపోతుండేవి. ఇలా చాలా రోజులు గొంగలి పురుగులు సీతాకోక చిలుకలా ఎలా మారుతుందో చూడాలని ప్రయత్నించాడు. కాని సీతాకొక చిలుక పుట్టుక మాత్రం చూడలేకపోయాడు.

ఒకనాడు మంత్రిగారిని పిలిచి తన మనసులోని ఇదే కోరికను వెల్లడించాడు. మంత్రి ఇది విని వెంటనే ఆ గొంగళి పురుగులు ఉన్న చెట్టు దగ్గర భటులను

నియమించి సీతాకోక చిలుక పుట్టే సమయాన్ని తెలియజేయండి అని ఆదేశించాడు. భటులు అలాగే అని గొంగళి పురుగులు ఉన్న చెట్ల దగ్గర కాపల కాసి సీతాకోక చిలుక పుట్టే సమయాన్ని మంత్రిగారికి తెలియజేయగా హుటా హుటీన రాజుగారికి వెంట బెట్టుకొని ఆ మంత్రిగారు, ఉద్యానవనానికి వెళ్ళారు. సరిగ్గా అదే సమయానికి గూడులో నుండి సీతాకోక చిలుక బయటకు రావడం మొదలు అయింది. గూడులో నుండి మెల్ల మెల్లగా సీతాకోక చిలుక బయటికి రావడం చూసిన మహారాజు అయ్యో ఎంత కష్టపడుతుందో పాపం అనుకొని దగ్గరకు వెళ్ళి ఆ గూడును తన దగ్గర ఉన్న చాకుతో చిన్నగా కోసి సీతాకోక చిలుకకి ఏమికాకుండా భయటకి వచ్చేలా ప్రయత్నం చేశాడు. అయితే ఆ సీతాకోక చిలుక బయటకు వచ్చి కింద పడిపోయి గిల గిల కొట్టుకొంటుంది. అది చూసి అయ్యో అయ్యో ఇది ఎగరలేకపోతుందే అని తన చేతిలోకి తీసుకొని పైకి ఎగిరివేసాడు. అయినా ఆ సీతాకోక చిలుక ఎగరలేక క్రింద పడుతూ మళ్ళీ ఎగరడానికి ప్రయత్నిస్తుంది. కాని రెక్కలు విచ్చుకోకపోవడంతో అలా తన్నుకొని అది చనిపోయింది.

అది చూసిన మహారాజు ఎంతో కలత చెందాడు.

"మంత్రి వర్య ఏమిటి ఇలా జరిగింది. సీతాకోక చిలుక చనిపోయింది." అని అడిగాడు. అప్పుడు మంత్రిగారు, "మహారాజా సృష్టిలో ప్రతిది తనకు తానుగా ఎదగడానికి ప్రయత్నించాలి అప్పుడే తన సామర్థ్యం ఏమిటో తెలుస్తుంది. ఒక విద్యార్థి విద్య నేర్చుకునేటపుడు గురువు శిక్షిస్తాడు. అలా గని గురువుకి శిష్యుడి మీద కోపం ఉందని అనుకోకూడదు. తను మంచి మార్గంలో పెడ్తున్నాడని భావించాలి. శిక్షించక పోతేనే ప్రమాదం. విచ్చలవిడి తనం పెరిగి ఆ విద్యార్థి సర్వనాశనం అవుతాడు. అలాగే ప్రకృతికి లోబడి జీవులు బ్రతకాలి. అది కష్టపడుతుందని అనుకొని మీరు సహాయం చేయబోయారు. చివరికి చనిపోయింది. ఇదిగో దీన్ని చూడండి. అని మరొక సీతాకోక చిలుక బయటకు రావడం చూయించాడు. రాజు గారు మళ్ళీ దాన్ని బయటకు తీయడానికి వెళ్ళబోతుంటే మహారాజా ఆగండి, ఏం జరుగుతుందో చూడండి అని అక్కడనే రాజును నిల్వరించాడు మంత్రి. సీతాకోక చిలుక తన చుట్టున్న వలయాన్ని చీల్చుకొని బయటకు వచ్చి రివ్వున ఆకాశానికి ఎగిరింది.

అప్పుడు మహారాజా చూసారా ఇది ప్రకృతి సహజంగా తనకు తానుగా పోరాడి, బయటకు రావడం వలన తన ఇంద్రియాలపై బలం పెరిగింది. దాని వలన ఆ సీతాకోక చిలుక రెక్కలు పటిష్టంగా ఎగరడానికి సహాయపడ్డాయి. ఇందాకా మీరు అది ఎక్కడ కష్టపడుతోందని కష్టపడకుండా సుఖ పెట్టాలని వలయాన్ని చీల్చేశారు. దీని వలన ఆ సీతాకోక చిలుకకి కష్టపడవలసిన పనిలేకుండా, బలం సరిపోక, రెక్కలతో బలం చాలక ఎగరలేక చనిపోయింది. అర్థమయిందా! మహారాజా! ప్రతి జీవికి పరమాత్మ స్వయం శక్తి నిచ్చారు. ఆ శక్తిని ఎవరికి వారే తెలుసుకోనివ్వాలి. అలా కాకుండా ఎక్కడ కష్టపతారని ఆ జీవి కష్టం కూడా మనమే పడితే వారి జీవితం నాశనం చేసిన వారిమి అవుతాం.

మంత్రి మాటల్లోని మర్మాన్ని గ్రహించిన మహారాజు ఆయనకు కృతజ్ఞతులు తెలిపి సన్మానించి, బహుమతులు ఇచ్చాడు.

ఈ కథ నేటి తల్లిదండ్రులకు సరిగ్గా అతికినట్లు సరిపోతుంది. పిల్లలపై చూపే అతి గారాబం, అతి ప్రేమ వారి యొక్క వినోదానికే తప్ప వికాసానికి దారి తీయదు. శిక్ష ఎక్కడ ఉంటుందో అక్కడే ప్రేమ ఉంటుందని గ్రహించాలి. కష్టం ఎక్కడ వుంటుందో ఉనికి, మనుగడ అక్కడ ఉంటాయని గ్రహించాలి.

– పబ్బత్ రమేష్

# నీళ్ళగా మారిన షర్బత్



స్టేజిపైన మెజీషియన్ ఒక గ్లాసులోని షర్బత్‌ను ఇంకో ఖాళీ గ్లాసులో పోశాడు. ఆశ్చర్యం! షర్బత్ నీళ్ళుగా మారిపోయింది. అందరూ ఆనందంతో చప్పట్లు కొట్టారు. ఈ మేజిక్ చెయ్యడానికి రెండు గాజు గ్లాసులు, ఎఱ్రసిరా, చిటికెడు బ్లీచింగ్ పౌడరు కావాలి. మొదటి గ్లాసులో సగం వరకు ఎఱ్రసిరా కలిపిన నీళ్ళు పోసి ఉంచు. పది చుక్కల నీళ్లల్లో చిటికెడు బ్లీచింగ్ పౌడరు (ఇది మెడికల్ షాప్‌లో దొరుకుతుంది) కరి గించి రెండవ గ్లాసులో పోసి ఉంచు. పైకి చూడటానికి రెండవ గ్లాసు ఖాళీగా కనిపిస్తుంది. మొదటి గ్లాసులో ఉన్న సిరా నీళ్ళను చూపించి, అది కొత్తరకం రోజ్ షర్బత్ అని మీ స్నేహితులకు చెప్పు. వాళ్ళు చూస్తూ ఉండగా మంత్రం వేస్తున్నట్లు నటించి ఆ షర్బత్‌ను రెండవ గ్లాసులో పొయ్యి. అంతే రంగు మాయమై షర్బత్, నీళ్ళలా మారిపోతుంది.

ఈ రకమైన మేజిక్ మీలో చాలామంది చాలా సార్లు చేసే ఉంటారు. కాని అది మేజిక్ అని గమనించి ఉడరు. బట్టలకయిన సిరా మరకలు పోగొట్టడానికి ఇదే పద్ధతి అవలంబిస్తారు. అయితే ఈ మేజిక్ ఎలా జరుగుతూంది? బ్లీచింగ్ పౌడర్‌లో 'క్లోరిన్' అనే ధాతువు ఉంది. నీటి అణువులలో ఆక్సిజన్, హైడ్రోజన్ అనే పరమాణువులు ఉన్నాయి. క్లోరిన్ వెళ్ళి నీటిలో ఉన్న హైడ్రోజన్‌తో కలుస్తుంది. వాటిని వెలిసి పోయేటట్లు చేస్తాయి. బ్లీచింగ్ పౌడర్ రంగు పోగొట్టింది అనడం కంటే ఆక్సిజన్ పరమాణువులు రంగు పోగొట్టా యనడం సబబుగా ఉంటుందేమో!

– మహీధర నళినీ మోహన్


## FORM IV (See Rule 8)

Statement about ownership and other particulars of periodical Bala Chelimi as required to be published in the first issue every year after the last day of February.

| | | |
|---|---|---|
| 1. | Place of publication | : Hyderabad |
| 2. | Periodicity of its publication | : Monthly |
| 3. | Printer's Name | : M.Veda Kumar |
| | Nationality | : Indian |
| | Address | : "CHANDRAM" 3-6-712/2, Street No.11, Himayatnagar, Hyderabad-500029. |
| 4. | Publisher's Name | : M. Veda Kumar |
| | Nationality | : Indian |
| | Address | : "CHANDRAM" 3-6-712/2, Street No.12, Himayatnagar, Hyderabad-500029. |
| 5. | Editor's Name | : M. Veda Kumar |
| | Nationality | : Indian |
| | Address | : "CHANDRAM" 3-6-712/2, Street No.12, Himayatnagar, Hyderabad- 500029. |
| 6. | Names and addresses of individuals who own the periodical and partners or shareholders holding More than one per cent of the total capital. | : M. Veda Kumar |

I, M. Veda Kumar, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
(M. Veda Kumar)


Date : 1st March, 2024 Signature of Publisher

# రంగుల పండుగ – హెూళీ

'**హెూ**ళీ' సరదాల పండుగ. పాత పగలను మరిచిపోయి పరస్పరం అర్థం చేసుకునేందుకు తోడ్పడే పండుగ. హెూళీ రోజు పురుషులు, స్త్రీలు, పిల్లలు – అందరి బట్టలు రంగు రంగుల నీళ్ళతో తడిసిపోతాయి. ముఖాలకు వింత వింత రంగులతో గుర్తుపట్టని విధంగా ఉంటారు. హెూళీ పాటలు పాడుతూ కనపడిన వారికందరికీ రంగులు పులుముతూ సరదాగా, ఆనందంగా గడిపే పండుగ ఇది. దీపావళి, దసరాలలాగే హళీ కూడా భారతీయుల ముఖ్యమైన పండుగలలో ఒకటి. దక్షిణాదిని కొన్ని ప్రాంతాలలో తప్పితే దేశం అంతటా దీనిని జరుపుకుంటారు.

హెూళీ వసంతకాలంలో వచ్చే పండుగ. చెట్ల కొమ్మలు కొత్త చిగుళ్ళతో, తోటలు, వనాలు, రంగు రంగుల పూలతో నిండి కనులకింపుగా ఉంటాయి. పురాణ కథలెన్ని ఉన్నా, ఈ పండగ మాత్రం పిల్లలకు పెద్దలకు సంతోషానిచ్చే **'రంగుల'** పండగ.







ఉత్సాహంగా, ఉల్లాసంగా... సందడి సందడిగా జరిగిన

# జహీరాబాద్ పిల్లల పండుగ

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 'శ్రామిక్ విజ్ఞాన కేంద్రం' ఆధ్వర్యంలో ఘనంగా, సందడి సందడిగా జరిగిన జహీరాబాద్ పిల్లల పండుగ వేలాదిమంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలలో ఉద్వేగాన్ని, ఉత్సాహాన్ని నింపింది. 2023 డిసెంబర్ 17న ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయ హైస్కూల్ సువిశాల ప్రాంగణంలో పాల్గొన్న రెండువేల ఎనిమిది వందల మంది విద్యార్థినీవిద్యార్థులు తమ తమ బహుముఖ ప్రజ్ఞాపాటవాలతో హాజరైన ఆబాలగోపాలాన్ని అలరించారు. నానాటికీ వీధివీధికీ విస్తరిస్తున్న ఇంటర్నెట్ వాడకం పాఠశాల విద్యార్థులను సైతం ప్రభావితం చేసి, సోషల్ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ చానల్స్, వీడియో గేమ్స్ వంటి డిజిటల్ ప్రపంచానికి బందీలను చేస్తున్న ఫలితంగా ప్రకృతికీ, సృజనాత్మకతకూ విద్యార్థులు దూరమైపోతున్నారు. దీనికి తోడుగా కరోనా విపత్తు పరిణామాల అనంతరం విద్యారంగంపై అలముకున్న క్రియాహీనత కొంతమేరకు కొనసాగుతూనే వున్నది. ఈ నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులను సృజనాత్మకత బాట పట్టించి వారిలో శారీరక, మానిసిక వికాసలు పరిఢవిల్లేందుకై సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ "శ్రామిక్ విజ్ఞాన కేంద్రం" గత రెండు సంవత్సరాలుగా పిల్లల పండుగ నిర్వహిస్తున్నది. ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన దాదాపు మూడు వేల మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ పిల్లల పండుగలో పాల్గొన్నారు. డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, స్టోరీ రైటింగ్, ముచ్చటగా మూడు నిమిషాలు, స్పెల్‌బీ, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, క్లాసికల్ డ్యాన్స్, జానపద నృత్యం, ఏకపాత్రాభినయం, జానపదగీతాలు, ఫ్యాన్సీ డ్రెస్, రైమ్స్, మట్టితో బొమ్మలు చేయడం, మ్యూజిక్ వంటి 14 రకాల ఈవెంట్స్ జరిగాయి. మొత్తం మూడు కేటగిరీలుగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

బాలసాహితీవేత్తలు శ్రీ గరిపెల్ల అశోక్, శ్రీ వి.ఆర్.శర్మ తదితరులు 'కథారచన' మరియు 'కథ చెప్పడం' అంశాలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శ్రీమతి ధనదుర్గ, లక్ష్మి, శ్రీ జహీర్, సిఏ ప్రసాద్, ఫయాజ్, ఫణీంద్ర, అన్వర్, మోహన్, నాగార్జున, శ్రీనివాస్‌బాబు, అడవిరాముడు, కెవి.రావులు వివిధ పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

జహీరాబాద్ పిల్లల పండుగకు ఆంధ్రప్రాంతం




నుండి విద్యార్థులు పాల్గొనడం విశేషం. బడీడు పిల్లల్ని అనుత్పాదక వ్యర్థ మాధ్యమాల బాట నుండి సృజనాత్మకతతో కూడిన శారీరక, మానసిక వికాసాల బాటపట్టించి వాళ్లలోని అంతర్గత నైపుణ్యాల్ని వెలికితీసే ప్రయత్నం హర్షణీయమని వీక్షకులు, ప్రముఖులు, న్యాయనిర్ణేతలు అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఇటువంటి సృజనాత్మక పండుగలు నిరంతరం నిర్వహించడం ద్వారా వాళ్లలో స్వేచ్ఛతో కూడిన ఎదుగుదలనూ, సృజనాత్మకతకూ చదువులు దోహదం చేయాలనీ, ఆ దిశలో తమ కృషిని కొనసాగిస్తామనీ జహీరాబాద్ పిల్లల పండుగ కన్వీనర్ డాక్టర్ ఎ. విజయలక్ష్మి, శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ బి. రాంచందర్, కార్యదర్శి డా. కె.శివబాబు తెలియజేశారు.

## అక్షర సేద్యం ఫౌండేషన్ కృషి అభినందనీయం



సమాజంలోని సమస్యలను ప్రశ్నించడమే కవిత్వమని, మనిషిని మనిషిగా నిలబెట్టేది, మానవత్వం గల మనిషిగా తీర్చిదిద్దడానికి కవిత్వం ఉపయోగపడుతుందని, బాలలను సన్మార్గంలో నడిపించడానికి సాహిత్య పోటీల నిర్వహణ అవసర మని, ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్న అక్షర సేద్యం ఫౌండేషన్ కృషి అభినందనీయమని ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో అక్షర సేద్యం ఫౌండేషన్ నిర్వహించిన కవితా పోటీల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన 42 మంది పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో కవి కొమురవెల్లి అంజయ్య, సభాధ్యక్షులు భైతి దుర్గయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, జక్కుల సతీష్, కవితా పోటీల కన్వీనర్ వేల్పుల రాజు, అక్షర సేద్యం పత్రిక ఎడిటర్ గుజ్జు అశోక్ కుమార్, బాల సాహితి కవులు, కవయిత్రులు, ఉపాధ్యాయులు, విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మరో గ్రంథాలయ ఉద్యమ సభ విజయవంతం...

రెండు తెలుగు రాష్ట్రాల నుండి పుస్తక ప్రియులు, గ్రంథాలయ ఉద్యమకర్తలు హాజరైన హైదరాబాద్ మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభ హిమాయత్‌నగర్‌లోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఆదివారం విజయవంతంగా జరిగింది.

మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ నిర్వహణలో ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగిన గ్రంథాలయ మహాసభలో చరిత్రలోకి నడిచిన గ్రంథాలయ వ్యవస్థ, డిజిటల్ కాలంలో గ్రంథాలయాల అభివృద్ధి – మన కర్తవ్యాలు, తెలంగాణలో నడుస్తున్న విభిన్న గ్రంథాలయాలు–ప్రయోగాలు అనుభవాలు, మరో గ్రంథాల ఉద్యమ భవిష్యత్ కార్యాచరణ అంశాలపై దశలవారీగా అతిథులు మరియు గ్రంథాలయ ఉద్యమకర్తలు చర్చించడం జరిగింది.

సాహితీవేత్తలు వేదకుమార్, భూమన్, కవి యాకూబ్, కరికులం కమిటీ మెంబర్ సిఏ ప్రసాద్, విద్యావేత్తలు ఎన్. ఉపేందర్ రెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, వి ఆర్ శర్మ, కథకులు పూడూరి రాజిరెడ్డి, జగదీశ్వర్ రావు, జి. వెంకటకృష్ణ, ఉమామహేశ్వర్, శ్రీశ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావు, వాసిరెడ్డి నవీన్, కత్తి పద్మ, శాంతారావు, మంచి పుస్తకం సురేష్, జివిస్ చలం, అస్వ శ్రీనివాస్, హరిత, యజ్ఞమూర్తి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రంథాలయాల అభివృద్ధికై చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి మాట్లాడారు.

గ్రంథాలయ ఉద్యమాన్ని నూతన సాంస్కృతిక ఉద్యమంగా తీర్చిదిద్దాలని భక్తులు అన్నారు. పుస్తకాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసే ప్రయత్నం కవులు, రచయితలు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.

గ్రంథాలయ ఉద్యమ నిర్వహణ కమిటీ సభ్యులు మంచికంటి, నారాయణ వేణు, కాసుల రవికుమార్, దశరథ్, సంజీవి మరో గ్రంథాలయ ఉద్యమ మహాసభను సమన్వయం చేశారు.

– మంచికంటి
9949535695





# "ద స్టోరీస్ అఫ్ యాపలగూడ చిల్డ్రన్"

తేదీ 11.2.2024 ఆదివారం, ఎన్టీఆర్ స్టేడియం హైదరాబాదులో జరిగిన 36వ జాతీయ బుక్ ఫెస్టివల్‌లో, ఆదిలాబాద్ జిల్లాలోని యాపలగూడ ప్రాథమిక పాఠశాల, ఐదవ తరగతికి చెందిన 18 మంది విద్యార్థులు రాసిన "ద స్టోరీ ఆఫ్ యాపలగూడ చిల్డ్రన్" అనే ఆంగ్ల కథల పుస్తక సంపుటిని బాలసాహితీవేత్తలు అయినా, జాతీయ బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, డాక్టర్ వీఆర్. శర్మ, సిఏ ప్రసాద్, బుక్ ఫేర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్ మరియు రమ శాండిల్య ఆవిష్కరించారు.

ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో "ద స్టోరీస్ అఫ్ యాపలగూడ చిల్డ్రన్" సంపాదకులు బుక గంగయ్య, ప్రధానోపాధ్యాయులు తురాటి గంగన్న, ఉపాధ్యాయులు బాపూరావు, షేక్ అలీ, హెర కుమ్ర జంగు, జాదవ్ స్వాతి, కొశ్నం కృష్ణ కుమార్, పసుల రవితేజ మరియు ఆంగ్ల కథలు రాసిన 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ గ్రామీణ ప్రాంతం నుంచి ఐదవ తరగతి విద్యార్థులు ఇలా ఆంగ్లంలో కథలు రాయడం ఎంతో అభినందనీయమని ఈ కథలో రాయించిన సంపాదకులు బుక గంగయ్యను మరియు విద్యార్థులను సభా వేదిక పైన ప్రశంసించడం జరిగింది. అదేవిధంగా 18 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలను కూడా అందించడం జరిగింది.

## సమాజంలోని సమస్యలను ప్రశ్నించడమే కవిత్వం

**అక్షర సేద్యం**

సమాజంలో సమస్యలను ప్రశ్నించడమే కవిత్వమని, మనిషిని మనిషిగా నిలబెట్టేది. మానవత్వం గల మనిషిగా తీర్చిదిద్దడానికి కవిత్వం ఉపయోగపడుతుందని, బాలలను సన్మార్గంలో నడిపించడానికి సాహిత్య పోటీల నిర్వహణ అవసర మని ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ అన్నారు. అక్షర సేద్యం ఫౌండేషన్ నిర్వహించిన కవితా పోటీల బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన 42 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

# పిల్లల మనో వికాసానికి కథలు దోహదం చేస్తాయి..

**చొక్కాపు వెంకటరమణ**



బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు, బహుమతి బాలల కథల పుస్తకాలను రవీంద్రభారతిలో ఆవిష్కరిస్తున్న దృశ్యం..

పిల్లల మనోవికాసానికి కథలు ఎంతగానో దోహదపడతాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ అన్నారు. హైదరాబాదు లోని రవీంద్రభారతిలో బాల సాహిత్య పరిషత్తు, మాచిరాజు బాల సాహిత్య పీఠము సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు మరియు బహుమతి బాలల పుస్తకాలను రేవూరి అనంత పద్మనాభరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కథలు చదవడం వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని అందుకుగాను పాఠశాల గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. బాల సాహిత్యము విద్యార్థులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వసుంధర దంపతులు, దాసరి వెంకటరమణ, మాచిరాజు కామేశ్వరరావు, సంఘన భట్ల చిన రామకృష్ణయ్య ఉండ్రాళ్ల రాజేశం, సమ్మెట ఉమాదేవి, అమరవాది నీరజ, పెందోట వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డితదితరులు పాల్గొన్నారు. ఆత్మీయ అతిథులుగా వచ్చిన పదిహేను మంది బాల సాహితీ వేత్తలను శాలువాలతో సత్కరించడం జరిగింది.




*విజేతలను ప్రకటిస్తున్న చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్, బాల చెలిమి ఎడిటర్ మణికొండ వేదకుమార్*

# సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో ప్రతిభ చాటిన శ్రీలత

**జా**తీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో లీలావతి దవే సైన్స్ ఫిక్షన్ కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పెద్దపల్లి జిల్లా నర్సింహులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న వేల్పుల శ్రీలతకి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈ పోటీ ఫలితాలను హైదరాబాద్‌లో జరుగుతున్న బుక్ ఫేర్‌లో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ, బాల చెలిమి గ్రంథాలయ అధ్యక్షులు మణికొండ వేదకుమార్ ప్రకటించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా సి.ఏ.ప్రసాద్ ("నయి తాలీమ్" సౌత్ ఇండియా కోఆర్డినేటర్) వ్యవహరించారు. త్వరలో హైదరాబాద్ లో జరగబోయే కార్యక్రమంలో విద్యార్థినికి రెండు వేల ఐదు వందల రూపాయల నగదుతోపాటు, జ్ఞాపిక, ప్రశంస పత్రంతో సన్మానం చేయనున్నట్లు నిర్వాహకులు డా. వి. ఆర్.శర్మ,, గరిపెల్లి అశోక్, డి. పద్మావతి తెలియజేశారు. అంతేకాక ఇదే పాఠశాలలో పదవతరగతి చదువుతున్న బొట్ల లక్ష్మి గణేష్ కు కూడా ప్రత్యేక బహుమతి లభించింది. ఈ పోటీకి వచ్చిన ఉత్తమ కథలతో నిర్వాహకులు త్వరలోనే ఒక పుస్తకాన్ని ప్రచురించనున్నారు. ఈ మేరకు పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన వేల్పుల శ్రీలతను, ప్రోత్సాహక తెలుగు ఉపాధ్యాయుడు కందుకూరి భాస్కర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగుల రవీందర్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, ఆంజనేయులు, శ్రీధర్ రెడ్డి, స్వరాజ్య లక్ష్మి, పుష్పలత, జ్యోతి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# తెలుగు బాలసాహితీ సిగలో

# పర్యావరణ కథా సుమాలు

నేటి ఆధునిక సమాజంలోని సమస్యల్లో ఒకటి పర్యావరణ సమస్య, దీని నుంచి అధిగమించడానికి ప్రభుత్వ అటవీశాఖతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి తమ తమ పరిధిలో సమాజ చైతన్యం కోసం పర్యావరణం పరిరక్షణ దిశగా వివిధ పనులు చేపట్టాయి. అందులో భాగంగానే ఈ మహా చైతన్య యజ్ఞంలో సాహితీవేత్తలు కూడా భాగస్వామ్యం అవుతున్నారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి ముఖ్యంగా భావి పౌరుల్లో ఆచరణాత్మక చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో విద్యార్థులకు ప్రామాణిక అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఇంటర్ స్థాయి విద్యార్థులకు పర్యావరణ విద్యను పాఠ్యాంశంగా చేర్చడం జరిగింది. ఇందులో భాగంగానే బాల చెలిమి చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ వ్యవస్థాపకులు, సంపాదకులు, మణికొండ వేదకుమార్ సంపాదకత్వంలో 2023 సం॥లో పార్యవరణ, సాహిత్యం, ప్రాతిపదికగా తెలుగు బాల సాహిత్యంలో ప్రామాణికమైన కథా రచన జరిగింది.




పెద్దలు పిల్లలు విడివిడిగా వ్రాసిన ఈ పర్యావరణ కథలు ఎంతో ఉపయుక్తగా వుండటమేకాక పర్యావరణ ఉద్యమానికి ఎంతగానో సహకరించ గలవు అనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లోనే గాక తెలుగు మాట్లాడే ప్రాంతాల నుంచి కథలను పోటీ పేరున ఆహ్వానించి వచ్చిన అసంఖ్యాక కథల్లో పెద్దలు వ్రాసినవి 47, పిల్లలు వ్రాసినవి 24 పర్యావరణ కథలు ఎంపిక చేసి విడివిడిగా రెండు పుస్తకాలు ప్రచురించారు. మొత్తం 71 కథల్లో కథా వస్తువు ఒకటే 'పర్యావరణ రక్షణ', కానీ, కథలు చెప్పడంలో ఆయా రచయితల నేర్పు, ప్రతిభం కారణంగా కథలకు ఆసక్తి జతకూడి కడదాకా చదివిస్తాయి.

సాధారణంగా కథ చదివే పాఠకుడిని ఆకర్షించేవి వస్తువు, శైలి, ముగింపు తెలిసిన విషయాన్ని వస్తువుగా తీసుకుని కథను ఆసక్తి చదివించే టట్టుగ వ్రాయడం రచయితకు సాహసంతో కూడుకున్న పనే! అలాంటి కష్టమైన కథా రచనను ఇటు విద్యార్థి రచయితలు, అటు పెద్దవారైన రచయితలు ఎవరి స్థాయిలో వారు చేసి విజయం సాధించారు. సంపాదకుని కథల ఎంపిక తీరు కూడా అంతే ప్రామాణికంగా వుంది. ముందుగా భావి రచయితల కథా కృషి పరిశీలిద్దాం. ఈ 24 మంది విద్యార్థి రచయితలు 9వ తరగతి నుంచి డిగ్రీ చదివే వారు. ఈ వయసులోనే పర్యావరణ పరిరక్షణ పట్ల వారు చూపిన బాధ్యత అభినందనీయం.

ఒక మారుమూల గ్రామంలో సెల్‌ఫోన్ సిగ్నల్ కొరతను తీర్చడం కోసం రాజు అనే వ్యక్తి వ్యాపార దృష్టితో అక్కడ సెల్ టవర్ నిర్మించడం, తర్వాత దాని ద్వారా వచ్చే అనర్థాల వల్ల గ్రామస్తులు తిరుగుబాటు చేయడం, చివరికి హానిలేని అభివృద్ధి కావాలని అక్కడి వారు కరుకోవడం ఇతి వృత్తంగా వ్రాసిన కథ అందరి కోసం. ఈ కథ ద్వారా ఆ భావి రచయిత ముందుచూపు ఏమిటో అర్థం అవుతుంది.

స్వార్థతంతో చెట్ల కలప వ్యాపారం చేసి చివరకు ఆ చెట్టు ద్వారానే ప్రమాదానికి గురై పశ్చాత్తాపంతో చెట్ల పరిరక్షణకు నడుం బిగించిన రామయ్య నేపథ్యంతో సాగిన చెట్టు చెప్పిన పాఠం కథ కూడా చక్కటి సందేశాన్ని ఇస్తుంది. కాల్పనిక బాణిలో ఉన్న ఏకైక కథ 'చెట్టు మాట్లాడితే' ఇది కూడా వర్తమాన వైజ్ఞానిక దృక్పథంతో సాగటం విశేషం.

సితార, చెరువు, మార్పు, ఉద్యమం, తదితర కథలు, చక్కని పర్యావరణ సందేశాలతో ఆబాల గోపాలానికి పర్యావరణ చైతన్యం కలిగిస్తున్నాయి. ఈ కథల్లో మరో విశేషం కొందరు విద్యార్థులు అధ్యయన పరంగా ఆంగ్లమాధ్యమంలో చదువుతూనే అమ్మభాషలో చక్కని సృజనాత్మక కథలు అందునా ఎంపిక చేసిన వస్తువుని అందంగా ఆసక్తిగా చెప్పడం, ఇక రెండవ విభాగం పెద్దలు రాసిన పర్యావరణ పిల్లల కథలు ఇవి కూడా ఎంపిక చేయబడిన 47 ఉత్తమ కథలు, రచయితలంతా ప్రస్తుతం విరివిగా పిల్లల కథలు రాస్తున్న బాల సాహితీవేత్తలే!

పిల్లల కథలు అంటే కాల్పునిక కథలు, అద్భుత రస ప్రధానంగా... జంతువులు, పక్షులే ప్రధాన పాత్రలుగా సాగేవి అనే మూస ప్రాచీన ధోరణికి సంపాదకులు ఈ కథల ఎంపికలో చరమగీతం పాడటం అభినందించదగ్గ విషయం. రచయితలంతా లబ్ది ప్రతిష్టలైన వారు కావడం వల్ల, పర్యావరణ సంరక్షణ కథా వస్తువును పరిపరి విధాల అందమైన శైలుల్లో కథలు వ్రాసి తెలుగు బాల సాహిత్యం హుందాతనం కాపాడారు. ప్రాచీన విషయాలను సైతం వర్తమాన విధానంకు అన్వయించి చెప్పడంలో ప్రతి రచయిత శత శాతం విజయం సాధించారు.

నేటితరం పిల్లల ఆలోచనలకు అద్దం పట్టేలా ప్రారంభమై చివరకు ఆలోచింప చేసే ముగింపుతో కథకు నూతనత్వం అందించిన ఎంచక్కని కథ 'ఆకుపచ్చ వనం', పాఠశాలలో నిర్వహించబోయే హరితహారం కార్యక్రమంలో పాల్గొనడానికి ఇష్టపడక, మొక్కలు నాటటమే దండగ అని భావించిన రాము అనే విద్యార్థి ఆలోచనల్లో మార్పుకు శ్రీకారం చుట్టిన ఆ పాఠశాల పూర్వ విద్యార్థి పాత్ర ద్వారా అందమైన ముగింపు చెప్పడం ఈ కథకే హైలెట్.

పిల్లల సహజ అల్లరితత్వంతో చేసే అల్లరి పనుల వల్ల మూగజీవాలకు ఎటువంటి కష్టాలు నష్టాలు వస్తాయో చెప్పిన కథ 'చిన్ను బన్ను' మన సౌఖ్యం కోసం అలవాటు పడిగిస్తున్న ప్లాస్టిక్ వల్ల జంతువులకు ఎంతటి అపాయం కలుగుతుందో కళ్ళకు కట్టిన కథ 'ఆవుకు వచ్చిన బాధ', ఇదే కోవకు చెందిన ప్లాస్టిక్ శత్రువు మనకు మిత్రువు, మితంతోనే ఎలాంటి వాతావరణమైన సమతుల్యంతో ఉంటుంది అనే చక్కటి పర్యావరణ సూత్రాలను చెబుతాయి ఇందులోని కథలు, సంకెళ్ళ, లేటెస్ట్ గిఫ్ట్, ఆడపిల్లల చెట్టు, స్టీల్ బ్యాంక్ ఇలా విభిన్న శీర్షికలతో ఆసక్తిగా ఆకర్షిస్తూ అలరించే అందమైన కథలు ఎన్నో ఇందులో మనం చదవవచ్చు.

నేటి ఆధునిక బాల సాహిత్యానికి అవసరమైన ఈ కథలు సమాజానికి పర్యావరణ చైతన్యం అందించడంతో పాటు బాల సాహిత్యానికి సరికొత్త కథలను అందించడంలో అటు రచయితలు ఇటు సంపాదకులు నిజమైన లక్ష్యం సాధించారు అనుడంలో అక్షర సత్యం ఉంది.

– డా. అమ్మిన శ్రీనివాసరాజు,
7729883223

CENTRAL BOOKS
SINCE 1947

Your trusted Academic Partner - Then, Now & Forever

DIAMOND JUBILEE
CELEBRATING 75 YEARS OF
KNOWLEDGE, TRUST & LEADERSHIP



12 lakhs + Customers | 700+ Schools | 15 Business Awards | Online Services | Digital Learning | Books and Stationery Supplies

**Head Office :** 6-3-553,C1, Quena Square, Erramanzil, Somajiguda, Hyderabad. Tel: 040-24098282

Regd. Office : Central Book Shop #5-9-186, Chapel Road, Abids, Hyderabad.

Warehouses: Plot No. P9/20, Sy. No. 81, IDA, Nacharam, Uppal Mandal, Medchal, Malkajgiri Dist.
Plot No: 1/5B, TSIIC Industrial Development Area, Nacharam, Medchal Dist., Hyderabad.

www.centralbooks.in

BALA CHELIMI, Telugu Children's Monthly Magazine
Date of Publication - March 2024

RNI Regn. No. 52828/92 TC No. TEL Tel01232

Oxford
Grammar High School

OGS JUNIORS
43 YEARS OF MERITORIOUS PERFORMANCE



**We make school time the best time for your kids**

At OGS Juniors, all the children are given a warm, safe, and stimulating environment so that they can grow to become individuals while exploring, imagining, creating, and playing.

- Loving atmosphere & play ground
- CCTV surveillance
- Certified teachers & caring staff
- Kids zone & play area
- Interactive & Value based Learning

**CARING TEACHERS & STAFF**
Your child will get the best care and attention

**ECO-FRIENDLY PRACTICES**
We let the children play with nature friendly material

**HUGE PLAYGROUND**
Your child will get lots of fresh air and playtime

**INTERACTIVE LEARNING**
Our trusted method helps your child communicate and learn with ease.

**Street No. 13, Himayathnagar, Hyderabad | Ph : 040 2763 6214, 99590 20512**

Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, H.No.1-9-1126/B, Azamabad, Musheerabad, Hyderabad-500020, Telangana State.
Published at "CHANDRAM", # 3-6-712/2, 12th Street, Himayatnagar, Hyderabad-500029, Telangana.
Editor: Manikonda Vedakumar. RNI Reg No. 52828/92, Tc No: TEL Tel01232.
Cell : 9030626288, Mail ID : edit.chelimi@gmail.com